Reg. No.3435/57 Postal Reg. No. H/HD 901/2006-8

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మ సమాజ పక్షమున 1914 నుంచి ప్రచురింపబడుచున్నది.

# DHARMASADHANI

A JOURNAL IN TELUGU & ENGLISH DEVOTED TO SPIRITUAL, MORAL, SOCIAL AND CULTURAL IDEALS, PUBLISHED BY ANDHRA BRAHMO SAMAJAM SINCE 1914

సంపుటి (19) November నవంబరు 2015 సంచిక (6)



*Editor* : **Ravi Sankar Banda** *Associate Editor* : **Ch.Keshav Chand**

చిరునామా : హైదరాబాద్ దక్కన్ బ్రహ్మ సమాజ మందిరము, హనుమాన్ టేకిడి, ఆబిడ్స్, హైదరాబాదు -500 001

Address : Hyderabad Dakkan Brahma Samaj Mandir, Hanuman Takedi, Abids, Hyderabad - 500 001.

Telephone : 07093927442, 07093927443

E-mail :info@dharmasadhani.org website : www.dharmasadhani.org

సంపాదక వర్గము :

పంతగడ శేషమ్మ, దాములూరి మధు బిందు, సిలువేరు సుదర్శన్, దేవగుప్తాపు సార్వభౌమారావు

Printed & Published by M. Ajay Gowtham for the Andhra Brahmo Samaj, Hyderabad

Printed at Saptagiri Printing Works, Vidyanagar, Hyderabad - 500 044.

చందా : రూ॥100/-(3 సం॥లకు) పోషకులు(PATRON) రూ॥500/- విడి పత్రిక : రూ॥10/-

# విషయ సూచిక


| | | | | |
|---|---|---|---|---|
| 1. | (సంపాదకీయం) బ్రహ్మోపాసన–ఆవశ్యకత | : | బందా రవి శంకర్ | 1 |
| 2. | సృష్టి కర్తతో సంభాషణ | : | డా.జ్యోత్స్నా ఇలియాస్ | 3 |
| 3. | Dowry menace | : | Rajesh Ponuku | 4 |
| 4. | మహర్షి మహోపదేశములు | : | మహర్షి దేవేంద్రనాథ్ ఠాగోర్ | 6 |
| 5. | యజుర్వేదము – 40వ అధ్యాయం–10వ మంత్రము | : | బందా రవిశంకర్ | 8 |
| 6. | Brahmotsav spread the message of Brahma | : | Ashis Basu | 10 |
| 7. | మూర్తిపూజ | : | స్వామి దయానంద సరస్వతి | 13 |
| 8. | Devotion | : | Siluveru Sudarshan | 16 |
| 9. | వర్షము | : | శ్రీ కందుకూరి వీరేశలింగం | 17 |
| 10. | Eeswara Chandra Vidya Sagar-Part 1 | : | Madhu Bindu.D | 19 |
| 11. | దూరదృష్టి | : | శాంతి ప్రియ | 20 |
| 12. | సమాజవార్తలు | : | | 22 |
| 13. | సందేశములు | : | | 24 |
| 14. | విరాళములు | : | | 24 |

DHARMASADHANI

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్ర బ్రహ్మసమాజ పక్షమున 1914 నుంచి ప్రచురింపబడుచున్నది.

సంపుటి (19) November నవంబరు 2015 సంచిక (6)

సంపాదకీయం

## బ్రహ్మోపాసన-ఆవశ్యకత

- బందా రవి శంకర్

మనిషి యొక్క ఆధ్యాత్మిక వికాసమునకు, పురోగతికి బ్రహ్మోపాసనను నిత్య కర్మానుష్ఠానంగా అభ్యసించి, ఆచరించుట అవసరమని బ్రహ్మధర్మము విశ్వసిస్తుంది. బ్రహ్మోపాసన యొక్క ప్రాశస్త్యము గురించి, వివిధ రకముల బ్రహ్మోపాసన పద్ధతులను గురించి, చాలా స్పష్టముగా, శాస్త్ర ప్రామాణికతతో ధర్మసాధనిలో ప్రచురితమౌతున్న యజుర్వేదము యందలి 40వ అధ్యాయములోని 2,5,9,17 శ్లోకములలో వివరించియున్నాను. ఈ సంపాదకీయము నందు బ్రహ్మోపాసన యొక్క ఆవశ్యకతను గురించి తెలుసుకుందాము. బ్రహ్మోపాసన అను పదము బ్రహ్మ మరియు ఉపాసన అను పదముల కలయిక వలన ఏర్పడుచున్నది. బృహదితిః బ్రహ్మం, బ్రూయాత్ న ఇతిః బ్రహ్మం అను నిరుక్త సూత్రము ప్రకారము అన్నింటి కంటే గొప్పనైనది, సర్వమును సృష్టించి, తాను ఎవ్వరి చేత సృష్టించబడనిది బ్రహ్మము అని అర్థము. ఉపాసన అను పదము ఉప మరియు ఆసన అను పదముల కలయిక వలన ఏర్పడుచున్నది. "ఉప" అనగా సమీపముగా, "ఆసన" అనగా "కూర్చుండుట లేదా ఉండగలుగుట" అని అర్థము కలదు. సర్వోన్నతుడైనటువంటి పరమేశ్వరుని యొక్క తత్వమును తెలుసుకొని, సర్వకాల సర్వావస్థల యందు ఆయనకు దగ్గరవ్వటానికి చేసే ప్రయత్నమే బ్రహ్మోపాసన యని స్పష్టమగుచున్నది. దీనిని వేదముల యందు బ్రహ్మ యజ్ఞమని తెలిపిరి. పరమేశ్వరుని నామస్మరణ, గాయత్ర్యాది మంత్రములతో కూడిన సంధ్యావందనము మొదలగు బ్రహ్మోపాసనా పద్ధతులు వేదముల యందు తెలుపబడినవి. స్వచ్ఛమైన మనోవాక్కాయ కర్మలు తప్ప, ఏ బాబాగాని, ప్రవక్త గాని పరమేశ్వరునికి మనకు మధ్య దూతగా వ్యవహరించి మనలను ఆయన దగ్గరకు చేర్చలేడని ఇంతకు ముందు సంపాదకీయములలో తెలుసుకున్నాము (దూతమ్ వో విశ్వ వేదసమ్). మనిషి పరమేశ్వరునికి చేరువ కాగల పనులను నిత్యము ప్రయత్నపూర్వకముగా, విధిగా ఆచరించాలి. అలా ఆచరించకపోతే మాయలో పడి మోక్ష పథమునకు శాశ్వతముగా దూరమౌతాడు.

నిరంజనుడు, నిరాకారుడైన పరమేశ్వరునికి భౌతికముగా దగ్గరవుట అసాధ్యమని, కేవలము శుద్ధమగు మనోవాక్కాయ కర్మలచేత మాత్రమే ఆయన సామీప్యతను పొంది ఆయన అనుగ్రహమును పొందగలమని గ్రహింపవలెను. ఉదాహరణకు మనము మన తల్లితండ్రులు, ఆచార్యులు నిర్దేశించిన విధముగా నడుచుకొనుట ద్వారా మాత్రమే వారి అనుగ్రహమును ప్రేమాభిమానములను చూరగొని వారికి దగ్గర అవ్వగలము. అంతేగాని కేవలము భౌతికముగా దగ్గరున్నంత మాత్రాన వారి మనస్సులను గెలుచుకొని వారికి దగ్గరవ్వలేము. భౌతికముగా ఎంత దగ్గరగా ఉన్నా వారు నిర్దేశించిన నియమములను అనుసరించి నడుచుకొననిచో వారికి దగ్గరవ్వలేము. ఒక్కొక్కసారి వారు వద్దని వారించిన పనులను మాటిమాటికి చేయటం వలన వారి ప్రేమాభిమానములకు శాశ్వతముగా దూరము అయ్యే అవకాశము ఉంది. అదే విధముగా పరమేశ్వరుడు నిర్దేశించిన వైదిక నియమావళిని అనుసరించి త్రికరణశుద్ధిగా నడుచుకొనుట ద్వారా మాత్రమే మనము ఆయన అనుగ్రహమును పొందగలమని గ్రహింపవలెను. ఇందుకు విరుద్ధముగా ప్రవర్తించిన ఎడల తదనుగుణమైన శిక్షను అనుభవించవలసి ఉంటుంది. పరమేశ్వరుడు ప్రాణ వాయువుకంటే అత్యంత సమీపముగా ఉండి నిత్యము మనలను కనిపెట్టుకొని ఉంటాడని వేదములు తెలుపుచున్నవి. కావున సర్వకాల సర్వావస్థల యందు ఎల్లరూ ప్రాప్తించుకొనగలిగిన పరమేశ్వరుని నుండి మన యొక్క మూర్ఖమైన, కల్మషమైన ఆలోచనలు తప్ప ఏదియూ మనలను దూరము చేయలేదని స్పష్టమగుచున్నది. ఈ విషయములను ఈ క్రింది వేద శ్లోకము సమర్థించుచున్నది.

**ప్రేష్ఠం వో అతిథిం స్తుషే మిత్రమివ ప్రియమ్ । అగ్నే రథం న వేద్యమ్ ॥ (సామ పూర్వ - 1-5)**

**తాత్పర్యము :** పరమేశ్వరుడు సర్వకాల సర్వావస్థల యందు

ప్రాప్తించుకొనదగినవాడు,సర్వత్రా కీర్తింపబడువాడు. ప్రాణవాయువు కన్న అత్యంత సమీపుడు, అత్యంత ప్రకాశమానమైన వాడు. ప్రాపంచిక జీవనమున గల సమస్త అవసరములను గుర్తించి వానిని ప్రసాదించువాడు, మరియు ఉత్తమ గతులను ప్రాప్తింపజేయుటకై జీవనరథమునకు ఎల్లవేళలా సారధ్యము వహించువాడు. కావున ఇట్టి ఈశ్వరుడినే ఎల్లరూ ఉపాసించవలెను.

కొందరు భక్తి పేరుతో ఏమి చేసినా తప్పులేదని, భగవంతుడు అన్ని అర్థము చేసుకోగలడని భావిస్తారు. కొందరు ఉపాసనయనగా పరమేశ్వరుని పొగడటమని, ఆయనకు కానుకలు, బలులు ఇవ్వటమని భావిస్తారు. కొంతమంది పరమేశ్వరునికి మన పొగడ్తల, కానుకల, బలుల అవసరమేముందని వాదిస్తారు. పరమేశ్వరుడిని పొగడటము, నిందించటము, ప్రలోభపెట్టడము, ఆయనపై అలగటము, కోపము తెచ్చుకోవటము, ఆయనతో బేరాలాడటము, ఇత్యాది విషయములు, పనులు బ్రహ్మోపాసనలో భాగము కాదు. ఇలానే తాగి తందనాలు ఆడటం, అశ్లీలమైన నృత్యములు, పరమేశ్వరుని గురించి అసభ్యకరమైన అంగాంగ వర్ణనలు ఇవి ఏవీ కూడా బ్రహ్మోపాసనలో భాగము కావు. ఇవి బ్రహ్మోపాసనకు పూర్తిగా విరుద్ధమైనటువంటి పనులు. ఇటువంటి కర్మలను బ్రహ్మధర్మము పూర్తిగా నిరసిస్తుంది. రాజారామ్మోహనరాయ్, స్వామి దయానంద సరస్వతీ వంటి ఎందరో బ్రహ్మజ్ఞానులు. వైదిక ఆచార్యులు పరమేశ్వరునికి చేరువ కావటానికి, అనుసరించవలసిన బ్రహ్మోపాసనా పద్ధతులను ఎంతో చక్కగా ఆచరించి చూపించారు.

పరమేశ్వరుడిని మనిషి ఉపాసించవలసిన అవసరము ఏముంది? ఏ అవసరము లేని పరమేశ్వరునికి మన ఉపాసనల అవసరము ఏమిటి? సర్వజ్ఞుడైన పరమేశ్వరుడు ఉపాసనతో సంబంధం లేకుండా మన అవసరములను గుర్తించలేడా? ఆయనను ఉపాసిస్తేనే గాని ఆయన మన అవసరాలు తీర్చడా? పరమేశ్వరునికి మనిషి తనను ఉపాసించవలెనన్న కోరిక ఎందుకు? ఇత్యాది సందేహములు కొందరి మనస్సును ఇబ్బంది పెడుతుంటాయి. ఈ ప్రశ్నలను సంధించే ముందు మనిషి మొదట, ఉపాసన అవసరము ఎవరికి ఉంది? మనిషికా పరమేశ్వరునికా? అనే విషయమును స్పష్టముగా అర్థము చేసుకోవాలి. సర్వతోముఖ పరిపూర్ణుడైన పరమేశ్వరుడు సమస్త విశ్వమునకు ఆధారభూతుడని, ఆయన మాత్రం ఎవరి మీద ఆధారపడడని, ఆయనయే ఎల్లరి అవసరములు తీర్చువాడని, ఆయనకు ఎవరి అవసరము లేదని ఇంతకు ముందు తెలుసుకున్నాము. మనిషి పరమేశ్వరుడిని విశ్వసించినా, విశ్వసించక పోయినా, ఉపాసించినా ఉపాసించకపోయినా మనిషికి కావలసిన ప్రాపంచిక అవసరములను పరమేశ్వరుడు ప్రసాదిస్తూనే ఉన్నాడు. ఒక్కసారి ఆలోచించండి. ఎవరి ఉపాసన వలన పరమేశ్వరుడు ప్రతి ప్రాణి యొక్క అవసరములకు తగినటువంటి ఆహార, నివాసములను కల్పించుచున్నాడు? ఎవరి ఉపాసన వలన మనిషి శరీర వ్యవస్థలు తమ విధులను నియమబద్ధముగా నిర్వర్తించుచున్నవి? ఎవరి ఉపాసన వలన సూర్యుడు వెలుగునందించుచున్నాడు? ఎవరి ఉపాసన వలన రాత్రి పగలు ఏర్పడుచున్నవి? కేవలం పరమేశ్వరుని అనుగ్రహము వలననే సమస్త ప్రకృతి ఎంతో లయబద్ధముగా సంతులనతతో నడుచుకొనుచున్నది. మనకంటే ముందు పుట్టి, మన జన్మకు కారణమైన తల్లిదండ్రుల పుట్టుకకు మన ఉపాసన కారణము కాదు కదా. అలానే మనము గాని, మన తల్లిదండ్రులు గాని మన ఉపాసన కారణము కాదు కదా. అలానే కోట్ల సంవత్సరాల నుండి ఎంతో నియమబద్ధముగా, లయబద్ధముగా నడుచుచున్న నక్షత్రమండలముల, గ్రహమండలముల గతులకు మన ఉపాసన కారణము కాదు కదా. దీనిని బట్టి విశ్వములో ఉన్న సమస్త ప్రాణుల యొక్క ఆంతరంగిక వ్యవహారములను ఎరిగిన పరమేశ్వరుడే, ఎవరి ఉపాసనతో సంబంధం లేకుండా కేవలం తన అనుగ్రహము వలన మాత్రమే ప్రతి ప్రాణి యొక్క అవసరములను తీర్చుచున్నాడని స్పష్టమగుచున్నది. మనిషి ఆచరించే ఉపాసనల వలన పరమేశ్వరునికి ఏ విధమైన లాభము గాని నష్టము గాని కలుగదు. ఆయన శక్తి పెరగటము కాని, తరగటము గాని జరుగదు.

పైన తెలిపిన విధముగా మనిషి ఆస్తికుడైనా, నాస్తికుడైనా, బ్రహ్మధర్మమును విశ్వసించినా విశ్వసించకపోయినా, బ్రహ్మోపాసనను ఆచరించినా, ఆచరించక పోయినా పరమేశ్వరుడు మనిషి మనుగడకు కావలసిన వివిధ రకముల ప్రాపంచిక అవసరములను సమకూర్చుచున్నాడని స్పష్టమగుచున్నది. కాని మనిషి జీవన లక్ష్యమైన మోక్షపథమును పొందవలెనన్న, రౌరవాదుల నుండి తప్పించుకొనవలెనన్న పరమేశ్వరుని యొక్క తత్వమును తెలుసుకొని, సరియైన బ్రహ్మోపాసనా పద్ధతులను అనుసరించుట తప్ప వేరొక మార్గము లేదని వేదముల యందు స్పష్టముగా తెలుపబడినది. అందుకే బ్రహ్మధర్మము చాలా స్పష్టముగా ఆధ్యాత్మిక వికాసమునకు, పురోగతికి బ్రహ్మోపాసన అవసరమని తెలుపుచున్నది. మనిషి బ్రహ్మోపాసనను వీడి అన్య ఆరాధన పద్ధతులను అనుసరించుట ద్వారా కొంత తాత్కాలికమైన ప్రాపంచిక పురోగతిని సాధించినట్లు భ్రమించినప్పటికీ, శాశ్వతమైన మోక్షపథమును పొందుటలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేడు. అంతేకాక తప్పుడు ఉపాసనా పద్ధతులను అనుసరించుట ద్వారా మోక్షపథమునకు శాశ్వతముగా దూరము కాగలడు. ఇదే విషయములను ఈ క్రింది వేదశ్లోకము దృఢపరచుచున్నది.

**వేదాహమేతం పురుషం మహాన్తమాదిత్యవర్ణం తమసః పరస్తాత్ ।
తమేవ విదిత్వాతి మృత్యుమేతి నాన్యః పన్థా విద్యతే యనాయ॥
(యజు:31:18)**

**తాత్పర్యము :-**ఈశ్వరుడు సర్వత్ర విద్యామానుడు, ఆద్యంత రహితుడు, మరియు మహత్ కర్త. ఆయన అజ్ఞానాంధకారమునకు ఆవల నుండువాడు మరియు మానవులను అట్టి అంధకారమునందు పడకుండా దాటించువాడు. విశ్వములో లెక్కకు మిక్కిలిగా సూర్యులను సృష్టించినట్టి పరమేశ్వరుడు అత్యంత ప్రకాశవంతుడు. అటువంటి సర్వత్రా పరిపూర్ణుడైన పరమేశ్వరుని గూర్చి తెలుసుకొనుట, ఆయనను ఉపాసించుట తప్ప మానవునకు మోక్షమును ఒసంగు మార్గము మరియొకటి ఏదియును లేదు. ✦

# సృష్టికర్తతో సంభాషణ

**- స్వేచ్ఛానువాదం : డా.జ్యోత్స్నా ఇలియాస్**

**ప్రశ్న :- నా మనసుకు నచ్చిన వృత్తిలో వుండి, నా కుటుంబాన్ని పోషించుకుంటూ సంతృప్తితో సంతోషంగా జీవించాలనుకోవడం అత్యాశా?**

**జవాబు:-** కానేకాదు. అలాగే చెయ్యి !

**ప్రశ్న :- మళ్ళీ అదేమిటి? సాధ్యం కావడం లేదు కదా?**

**జవాబు :-** ఎందరో చేస్తున్నది అదే ! తమకు నచ్చిన పని చేసుకుంటూ ఆనందంగా జీవితం గడుపుతున్నారు. అదే పని చేస్తున్న మరికొందరు- నీ వంటి వారు ఆనందంగా ఉండలేకపోతున్నారు. ఎందుకంటావ్?

**ప్రశ్న :- వారికి నైపుణ్యం, సామర్థ్యం ఎక్కువేమో !**

**జవాబు :-** కావచ్చు; కొందరి విషయంలో నీవు అన్నదే నిజం కావచ్చు. కానీ, సమాన సామర్థ్యం గల మరికొందరి గురించి ఆలోచించు. ఇద్దరు వ్యక్తులు బాగా చదువుకొని, మంచి మార్కులు తెచ్చుకున్నారనుకో ! ఆ ఇద్దరికీ ఒకే వృత్తిలో ఆసక్తి, సామర్థ్యం వున్నాయనుకో, ఇద్దరూ వృత్తి మెళుకువలలో ఆరితేరినవారే అయినా, ఒకరు బాగా రాణిస్తారు; మరొకరు రాణించలేరు. ఎందుకంటావ్?

**ప్రశ్న :- స్థానబలం !**

**జవాబు :-** స్థాన బలమా? అంటే?

**ప్రశ్న :- ఒకసారి నా మిత్రులు చెప్పారు - ఏదైనా వ్యాపారం చేయాలనుకుంటే ముందుగా నా స్థానాన్ని - నీవు చేరుకోదలచిన గమ్యాన్ని ముందుగా నిర్దేశించుకోవాలన్నారు. నీవు ఏంచేయదలచావు అన్నది ముఖ్యం కాదు. ఏ స్థాయికి చేరుకోదలచావు, అనే విషయం ముఖ్యమని నా మిత్రులు నాకు హితవు చెప్పారు.**

**జవాబు :-** ఇది అక్షరసత్యం !

**ప్రశ్న :- నా ప్రశ్నకు నేనే సమాధానం చెబుతున్నట్టుంది. గమ్యమే ఆత్మకు ముఖ్యం. ఆది-తుది; ఈ రెండే ప్రధానం. నీ ప్రస్తుత స్థాయి ఏమిటి? నీ భవిష్యత్ స్థాయి ఏమిటి?**

అనుమానంతో, అపోహతో అనుక్షణం భయపడుతూ జీవించే వారున్నారు. అవగాహనతో, ఆత్మవిశ్వాసంతో ప్రేమగా జీవితాన్ని ఆహ్వానించేవారూ ఉన్నారు.

సమాన సామర్థ్యం గల ఇద్దరు వ్యక్తులలో, వారి విజయాన్ని, సాఫల్యాన్ని నిర్దేశించేది వారి వైఖరి; కేవలం వారు చేసే పని కాదు.

వారిలో ఒకరు, నిష్కపటంగా, స్నేహభావంతో పదిమందికి సాయపడుతూ ఆత్మవిశ్వాసంతో ఆనందంగా ఉంచవచ్చు;

రెండవ వ్యక్తి గుంభన, దాపరికాలతో, సంకుచితంగా ప్రవర్తిస్తూ, స్వార్థపూరితంగా ఎవరికీ సహాయపడకుండా, సదా ఆత్మనిందతో, అసంతృప్తితో జీవిస్తూ తన వృత్తిలో కొనసాగుతుండవచ్చు. తన పని పట్ల గౌరవం లేకుండా, ఏదో కర్మకాండలా ఆ పనిచేస్తూ అగచాట్లు పడుతుండవచ్చు. ఇటువంటి వారికి ఎంత సామర్థ్యం, ఎన్ని తెలివితేటలు ఉన్నా, అవన్ని నిరర్థకమే కాగలవు.

కనుక, మన వైఖరి, మన ధృక్పధమే మన జీవితాన్ని నడిపిస్తాయి.

**జవాబు :-** చక్కగా విశ్లేషించి చెప్పావు. నీవు ఒక ఉదాత్తమైన, ఉన్నతమైన స్థాయిని ఎంపిక చేసుకున్నావనుకో ! మంచితనం, కరుణ, సానుభూతి, అర్థం చేసుకునే మనస్తత్వం, క్షమాగుణం, ప్రేమభావం వంటి లక్షణాలను ఎంచుకున్నావనుకో ! దైవత్వాన్నే ఎంచుకుని, నీలోని దివ్యలక్షణాలను వృద్ధి చేసుకొన్నావనుకో! అటువంటప్పుడు నీ అనుభవం ఎలా వుంటుంది?

నీలోని దివ్యత్వం, దివ్యత్వాన్నే ఆకర్షిస్తుంది. నీలో దానవత్త్వం వుంటే, నీ జీవితం దానవత్వానికేసి మాత్రమే ఆకర్షితమవుతుంది.

నీవు దేహబలంతో ఈ లోకంలో ఏవేవో గొప్ప పనులు సాధించేయాలని పుట్టలేదు. నీ ఆత్మశక్తిని నిరూపించుకొనేందుకే నీవు జన్మించావు. నీ దేహం నీకు ఉపకరించే సాధనం, నీ బుద్ధి నిన్ను నడిపించే సాధనం, నీ ఆత్మ అభిలాషకు అనుగుణంగా నిన్ను ముందుకు నడిపించగల శక్తిమంతమైన సాధనం-బుద్ధి.

**ప్రశ్న :- అదేమిటి? ఆత్మాభిలాష ! అంటే ?**

**జవాబు :-** చెప్పు. ఆత్మాభిలాష అంటే ఏమిటి?

**ప్రశ్న :- నేను చెప్పాలా? నాకు తెలియకనే నిన్నడిగాను.**

**జవాబు :–** నాకు తెలియకనే నేను నిన్ను అడుగుతున్నాను.

**ప్రశ్న :– ఇలాగే కొనసాగుదామా? నేను నిన్ను అడగడం, మళ్ళీ నీవు నన్ను అడగడం!**

**జవాబు :–** అలాగే జరుగుతోంది కద! ఆగాగు! ఇందాక నువ్వు ఏమన్నావు?

**ప్రశ్న :– నా మనస్సుకు నచ్చినట్టు నేను ఉండాలని అనుకోవడం అత్యాశా అని అడిగాను. అదేగా!**

**జవాబు :–** సరిగ్గా అదే ! ఆత్మలోని అభిలాష; అభీప్స!

**ప్రశ్న:– ఆత్మ యొక్క అభిలాష అంటే అదేనా?**

**జవాబు :–** స్థూలంగా చెప్పాలంటే, అదే ! ఒక విషయం గుర్తుంచుకోవాలి. నా లక్షణాలలో, నాలోని అంశంగా, ప్రతిరూపంగా జన్మించిన నీవు, నీ మనసుకు నచ్చినట్టు ఉండాలనుకోవడం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. నీవు నాలాగా ఉండాలనుకుంటున్నావని గ్రహించాలి. నీవు, "నేను"గా దేవుడిగా మారాలనుకుంటున్నావని గుర్తించు.

నా స్వభావ స్వరూపాలను, నా లక్షణాలను, నాలోని వైవిధ్యాలను, విశిష్టతను నీవు పూర్తిగా ఆకళింపు చేసుకోవాలి కనుక మరోమారు నీకు వాటిని నేను గుర్తుచేస్తాను. ఇప్పుడు కాదు...మళ్ళీ మనం సమావేశ మయినప్పుడు. ఇక ఉంటాను.

**నీల్ డోనాల్డ్ వాల్ష్ –ఆంగ్ల రచన–**
**కన్వర్ సేషన్స్ విత్ గాడ్**
**– సశేషము** ✧

---

# DOWRY MENACE

\- **Rajesh Ponuku**

India is country where more money is spent on daughter's marriage than her education. One of the biggest menaces of the Indian society is the dowry system. This fact that it is condemned by every modern citizen of this country and yet it still flourishes at a very large scale in our society is a testimony of how deeply rooted this system is in the Indian society.

Dowry refers to the durable goods, cash, and real or movable property that the bride's family gives to the bridegroom, his parents, or his relatives as a condition of the marriage. The dowry system is thought to put great financial burden on the bride's family. In some cases, the dowry system leads to crime against women, ranging from emotional abuse, injury to even deaths.

Due to dowry system, the sacred affair of marriage is destroyed and it is turned into a business deal. The brides are placed on the same class as those of cattle. The ugliest thing of this system is that the richer the family of the bride groom, the higher is their demand. A marriage life that starts with such a business deal can hardly be happy. The parents of the brides are put to inhuman pressure for a handsome dowry in kind or cash whatever it may be. All the noble virtues of human beings like love, affection, sense of equality, liberal motive, gentleness, sympathy, kindness etc. are buried like rotten corpses. This system is found in both rich and poor community.

Dowry is one of the most ancient practices of India and Oxford dictionary defines it as 'an amount of property or money brought by a bride to her husband on their marriage'. But the origins of dowry are far nobler than we imagine. Dowry was started by wealthy businessmen, kings and other influential people of the society as a means to give girls their due in the ancestral property as in those times, even till recent times, all the money and property went to the sons only. Later on it was used to provide "seed money" or property for the establishment of a new household. Till then the amount and contents of dowry were decided solely by the parents of the bride.

But now dowry is demanded by the groom's parents and marriage takes place only if a certain amount of dowry is paid by the bride's parents. Today dowry is given as compensation to the groom's parents for the amount they have spent in educating and upbringing their son. It is also considered a status symbol, especially in the high class, and generally the items of dowry are flaunted and hyped by both parties.

The effects of dowry system are many and varied but in almost all cases it is the girl's side which has to face the repercussions while the boy's side walks away from the issue unharmed, with their heads held high. When demands for dowry are not met, the bride is

subject to torture, and often even killed. Most of the dowry deaths occur when the young women, unable to bear the harassment and torture, commit suicide. Most of these suicides are by hanging oneself, poisoning or by fire. Sometimes the woman is killed by setting her on fire which is known as 'bride burning' and is disguised as accident to avoid criminal charges and punishment.

The Indian police say that they receive over 2,500 reports of bride-burning alone every year while the number of dowry deaths is about 9000. These numbers increase at a rate of 1-2% every year. It is also a reason why many parents don't want to have daughters, because of the dowry they will have to shell out at her marriage, and the stress they go through due to never-ending demands from her in-laws. In fact dowry deaths of a newly married bride are regularly in the news.

Bride price, also known as bride wealth, is a reversal of the dowry system. It's an amount of money or property paid by the groom or his family to the parents of a woman upon the marriage. In ancient literature, bride price has often been explained as payment made in exchange for the bride's family's loss of her labour and fertility within her kin group. The agreed bride price is generally intended to reflect the perceived value of the girl or young woman. This practice though less prevalent than dowry is still practiced in some rural areas of the country.

The government has taken many steps to stop the abominable practice of dowry. The payment of dowry has been prohibited under specific Indian laws including, the Dowry Prohibition Act, 1961 and subsequently by Sections 304B and 498A of the Indian Penal Code. Much anti-dowry legislation has also been made to tackle the dowry system. The media has also done its bit by showcasing the cases of dowry and its ill-effects.

Today dowry is not the innocent practice that it started out as but has turned into a social menace that cannot be reverted back to its original form; hence it must be eradicated from our society permanently.

---

# మహర్షి మహోపదేశములు

## 20వ ఉపదేశము

యోవై భూమా, తత్సుఖం, నాల్పేసుఖమస్తి.

**– మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్**

ఏది సర్వాధిక వస్తువో, దేని కంటే అధికమైనది గాని, దేనితో సమానమైనదిగాని మరొకటి లేదో, దానిని ఆశ్రయిస్తేనే సాటిలేని, శాశ్వతమైన సుఖము లభిస్తుంది. ఏది అల్పమైనదో, అశాశ్వతమైనదో, దానిని ఆశ్రయిస్తే అల్పము మరియు తాత్కాలికమైన సుఖము మాత్రమే కలుగును. మొదటిది, శాశ్వతమైనది – బ్రహ్మానందము; రెండవది, తాత్కాలికమైనది – విషయానందము.

అనేక భయాలతో నిండి ఉన్న ఈ సంసార సాగరాన్ని సుఖంగా దాటాలన్న సంకల్పమే మీకుంటే, దానికి అవతలిగట్టున ఉండు భయరహితమైన బ్రహ్మపదమును పొందాలన్న తీవ్రమైన కోరిక ఉంటే, మహాత్ముడగు పరమేశ్వరునివైపుకు మీ లక్ష్యమును మరల్చండి. ఈ క్షణము నుంచి ఆ జగదేకరక్షకునికి మీ జీవితాలను సంపూర్ణముగా అర్పించండి. మీ జ్ఞానమును ప్రకాశపరచి ఆయన మహాసత్యములను అవగాహన చేసుకోండి. మీ ప్రేమను వ్యాపింపచేసి, ఆ ప్రేమస్వరూపునికి అర్పించండి. మీ యిచ్ఛాశక్తిని బలోపేతం చేసి ఆ మంగళమయుని యిచ్ఛతో సమ్మేళనము చేయండి. ఆయన సత్యములను తెలుసుకోవడానికే మీ సమస్త జ్ఞానశక్తులను ఉపయోగించండి. లోకములోని అన్ని వస్తువుల కంటె, మీ శరీరము కంటె, మీ ప్రాణము కంటె కూడా, ఆయననే అధికముగా ప్రేమించండి. ఆయనకు హితమైన కార్యములు తప్ప, మరేమి మీరు ఇచ్ఛయించకండి, మీ మనస్సును, మీ హృదయమును మీ యిచ్ఛాశక్తిని ఆయన వశము చేయండి. ఆలోచిస్తే ఆయన గురించే ఆలోచించండి; ప్రేమిస్తే ఆయననే ప్రేమించండి, ఇష్టపడితే ఆయనకు ఇష్టమైన దానినే ఇష్టపడండి. సంపూర్ణముగా ఆయననే శరణువేడుకోండి. మనము మన శరీరాన్నిగాని, మన

మనస్సునుగాని, మన స్వశక్తివల్ల పొందలేదు. 'మనది' అనేది మనకేమేమి ఉందో, మనకు దేని దేనిపై అధికారముందో, దానినంతా కూడా ఆ పరమేశ్వరుని నుండే మనము పొందాము. మనకు ఉన్న స్వాతంత్ర్యము అను అమూల్యమైన అధికారమేదైతే ఉందో, అది సైతం ఆయన అనుగ్రహించిన వరప్రసాదమే. ఈ పరమ రహస్యమును మనమింత స్పష్టంగా గ్రహించగలుగుట ఆయన కరుణచేతనే. కావున మనము ఈ క్షణంలో చేయదగిన పని ఏమి? మనము ఈశ్వరుని నుండి, ఆయన ధర్మము నుండి విడిపోయి మన నీచభావములలో మునిగి, రాత్రింబవళ్లు శోకమోహములలో పడి కొట్టుకోవలసిందేనా? లేక మనంతట మనం, ఇచ్ఛాపూర్వకంగా, ప్రేమతో, మనది అను సమస్తమును, ఆయనకు సమర్పించి ఆ మహాత్యాగముచే మన హృదయములలో ఆవిర్భవించే మహా ఆనందము అనుభవిద్దామా? అల్పాశ్రయము వలన మనకు సుఖములేదు. ఈ ప్రపంచము తనకు గల సర్వస్వమును మనకిచ్చిననూ మనకు తృప్తి కలిగింపలేదు. ఆజ్యాది హవిస్సులు హోమము చేసిన కొద్దీ, అగ్ని హోత్రము మరింత ప్రజ్వరిల్లినట్లు, ప్రాపంచిక భోగములను అనుభవించిన కొద్దీ, కోరికలు తీరుటకు బదులు, కోరికలు పుడుతూనే ఉండును. ఐహికమైన ఐశ్వర్యములలో శాంతిలేదు. మనము ఎండమావుల వంటి సాంసారిక సుఖముల వెంట పరుగెత్తుతున్నాము. పరుగెత్తిన కొద్దీ, వగర్పు ఆయాసమే కాని, మన దాహము చల్లారడానికి ఒక చుక్క నీటినైనా పొందలేకపోయాము. ఈ సంసారములో మాటిమాటికి దెబ్బలు తిని తిని, చివరకు ఆ అమృతనికేతనుని చెంత చేరవలసిందే. దుఃఖముచే కృశించి కృశించి తుదకు ఆ సుఖసాగరుని శరణువేడవలసిందే. అల్పవిషయముల యందు సుఖములేదని, మన అనుదిన జీవితము యొక్క అనుభవము వల్ల మనకు తెలుస్తుంది. ఇక్కడ సుఖములని చెప్పబడు సమస్తము, తుదకు దుఃఖముగానే పరిణమిస్తుంది. మనము ఆత్మబంధువులనుకొని, ఆలింగనము చేసుకొన్న వారే, తుదకు శత్రువులుగా మారిపోవుచున్నారు. ఈ సంసారము సుఖములకు స్థానభూతము కాదు. ఈశ్వరుడు ఈ సంసారమును సుఖనిలయముగా చేయలేదు, ఉద్దేశించలేదు. ఆయన మనను ఈ సంసారమునందు ప్రవేశపెట్టినది, దీనియందలి సుఖ దుఃఖములలోను ఉచ్ఛ నీచావస్థలలోను, సకల పరిస్థితులలోను, శిక్షనొంది, ఇక్కడి అనుభవములను అన్నింటిని చక్కగా గ్రహించి, తుదకు ఆయన ఒడియందు చేరతామనే. ఈ భౌతిక ప్రపంచమును, ఆయన మనకు శాశ్వతనివాసముగా ఏర్పరచలేదు. మనము ఇందులో ప్రయాణికులము, యాత్రికులము, కాపురస్తులము కాము. మన చిర నివాసము ఆ అమృతనికేతనుడి యందే. ఇక్కడకు వచ్చినది, ఇక్కడ స్థిరవసతులను ఏర్పరచుకొని, మన అనంత జీవితమును ఇక్కడనే గడుపుటకు కాదు. ఇక్కడ మనము విషయములతో నిరంతర సంగ్రామము జరిపి, విషయరాజ్యము నందు అడుగడుగుచొప్పున, విషయరంగమునంతను స్వాధీనపరచుకొనవలెను. విషయ ప్రపంచమా మహావిశాలము. శత్రువులా మహాభయంకరులు, మాయావులు. యుద్ధముచేయడమెలా? శత్రుసంహారమెలా? మనవైపునకు, మన బలమువైపునకు, ఒక్కసారి మన దృష్టిని మరల్చినచో మన దౌర్బల్యము, మన భీరుత్వము, సమస్తమును నిరుత్సాహము కలిగించేవే. జయము కలలోని వార్త. అపజయమే నిశ్చయమనిపించును. కాని మన జీవిత భారమును మన మీద పెట్టుకొనక, మనజీవితమును ఆయనకు అర్పించి, భారము మొత్తమును ఆయన మీదనే ఉంచగలిగినచో, మన హృదయముల యందు ఆ ధర్మమూర్తి దివ్యబలమును, దివ్యోత్సాహమును ప్రేరణచేయును. సుఖసంపదల కంటె, దారిద్ర్యమే, కష్టములే, దుఃఖములే, మనను ఆ పరమేశ్వరుని సన్నిధానమున చేర్చుటకు ఎంతో తోడ్పడుచున్నవి. దీన హృదయముతో, పశ్చాత్తప్త మనస్సుతో, మనము విడిచిన కన్నీళ్లే, మన ఆత్మోద్యానమునందలి ధర్మవృక్షములకు జీవనమునిచ్చి, మనను అభ్యున్నతి నొందించి, ఈశ్వరుని వైపుకు మరల్చుచున్నవి.

మీరు మీదనుకొను సమస్తమును ఈశ్వరునకు అర్పింపుడు. జ్ఞానములో, ప్రేమలో, ఇచ్ఛలో, ఆ సత్య శివ సుందరస్వరూపుడగు పరమేశ్వరునితో సమ్మేళనమగుడు. మనకు సర్వస్వమును ఇచ్చిన మన జీవనవల్లభునికి, మన యిచ్ఛాపూర్వకముగా, కృతజ్ఞతాభివందనములతో, తిరిగి మన సర్వస్వము సమర్పింప లేకపోయినచో, మనకు స్వాతంత్ర్యము వలన లాభమేమి? నేడు కాకపోయిన, రేపైన, ఈ సమస్తమును మనము విడిచిపెట్టి పోవలసిందే. భూమండలాధిపతి ఐనాగాని, తన యావదైశ్వర్యమును ఇక్కడ విడిచి పెట్టి పోవలసిందే. గ్రుడ్డిగవ్వ కూడా మన వెంటరాదు. ఎప్పుడో ఒకప్పుడు, మనము తలచుకొని తలచుకొని మురిసిపోవుచున్న ఈ ధన మాన యశస్సుల దగ్గర, ఈ బలకుల పాండిత్య గర్వముల దగ్గర, సెలవు పుచ్చుకొని, ఈ ప్రపంచము నుండి తరలి పోవలసిందే. ఇప్పుడు జీవించి ఉన్నామనుట ఎంత నిశ్చయమో, ఇక కొంతకాలమునకు ప్రయాణమై పోతామనుట అంతే నిశ్చయము. కొంత కాలమైన తర్వాత, నా యీ వాక్కు స్థంభించిపోవును. ఈ కరచరణాది అవయవములు నిస్సారమై పోవును. ఈ మనస్సు శూన్యమయిపోవును. నిస్సహాయుడనై నేనొక్కడినే మిగిలిపోదును. నేను మనః పూర్వకముగా ఈశ్వరుని కొరకు ఏమేమి విడువలేక పోయానో, ఏ ఏ శక్తులను ఈశ్వరునికి హితమైన కార్యముల యందు వినియోగింపలేకపోయానో, వానినన్నింటిని మృత్యుదేవత, నా నుండి బలత్కారముగా లాగివేయును. అప్పుడు ప్రాణమిత్రులుగాని, ఆత్మబంధువులు గాని అడ్డము వచ్చి అణుమాత్రము కూడా సహాయము చేయజాలరు.

సోదరీ సోదరులారా ! జాగ్రత్తపడండి. మీ హృదయము అంధకారావృతము గాక ముందే, మీ హృదయము నందు జ్ఞానజ్యోతి వెలుగుచుండగానే, ఈశ్వరుని నుండి మీరేమేమి పొందారో, వానినన్నింటినీ ఆయనకు సమర్పించి, అనంత ఫలమును పొందండి. అస్థిరములు, నిరుపయోగకరమైన వస్తువుల నర్పించి, వానికి బదులుగా అమూల్యము, అక్షయము అగు ధనమును అర్జింపుడు. మీ జీవశక్తి చల్లారక ముందే, మీరు సర్వసంపదలతో తులదూగుచుండగానే, మీ ప్రాణమును, మనస్సును, సర్వస్వమును మీ యిష్టానుసారముగా ఆయనకర్పించి ధన్యులవ్వండి. మన ఈ తృణప్రాయమైన జీవితములను, ఆయన హస్తములందుంచినచో, ఇవే అమూల్యములు. అక్షయములు అగును. ఆయన అనుగ్రహమును సంపాదించుటకు మనము చేసే ఏ త్యాగమైనగాని త్యాగమనిపించు కుంటుందా? ఈ సమస్తమును ఆయనకై త్యాగముచేసి, మనము బిందు మాత్రత్యాగానందమును పొందగలిగినచో, ఈశ్వరుని అనుగ్రహమును లేశమాత్రమైనగాని ఆర్జింపగలిగినచో, ఆ ఆనందమును చవిచూసినప్పుడు, మనము చేసిన త్యాగమును పట్టించుకొందుమా! ఇప్పుడు మన హృదయములలో ఉండు కొన్ని కోరికలు, ఈ సంసారములోని సమస్త క్షుద్ర విషయములతో పెనవేసికొని యుండుట వల్ల మనము సులభముగా వానిని త్రెంపు కొనలేక పోవుచున్నాము. కాని ఒక్కసారి మన హృదయములలో, ఆయన ఆవిర్భావమును దర్శింపగలిగితే, ఒక్కసారి ఆయన మంగళచ్ఛాయ యందు విశ్రాంతి నొంద గలిగితే, మన హృదయ గ్రంథులన్ని శిథిలమై పోవును. ఆయన కొరకు త్యాగముచేయుట అత్యంత సులభముగా కనిపించును. "ఆయన ప్రసన్న ముఖమును దర్శించుటకు, నా సర్వస్వము ఇచ్చుట అనగా ఎంత? ఆయనకు సమర్పించుటకు అర్హమైనది నా దగ్గర ఇంకేమీ లేకపోయెనే" అని నాకు గర్వభంజనమై, సిగ్గుతో తలవంచుకోవలసి వస్తుంది. అప్పుడు ఈ ప్రపంచము యొక్క పై మెరుగులు, లోపలినిస్సారత, కన్నులకు కట్టినట్లు ప్రత్యక్షమై, "ప్రభూ! పరమేశ్వరా! నిన్ను నా హృదయమునందు చిరకాలము ఎలా ఉంచుకోగలను? నీవు నా సమస్తమును గ్రహించుము. నన్ను నీ దగ్గర ఉండనిమ్ము, నాకు నీ పాదముల దగ్గర కొంచెము చోటిమ్ము" అని ఆయనను వేడుకొందును. కాని, మనము నీచస్వభావులమగుట వల్ల, ఉపాసన యొక్క మరు క్షణమే, తిరిగి సంసారము యొక్క ఆకర్షణలచే, మోహ పరవశులమగుచున్నాము. ఈశ్వరుని గురించిన సమస్త మంగళ భావములును, వేసవికాలపు నదిజలమువలె, మన హృదయము నుండి ఎగిరిపోవును. తిరిగి ఆయన నుండి విచ్ఛిన్నులమై, దూరముగా ఉండిపోతాము. ఉపాసన చేసేటప్పుడు మనల్ని ఉర్రూతలూగించిన దివ్యావస్థ వెంటనే స్వప్న ప్రాయమైపోవును. కలగని మేలుకొన్నట్లగును. కాని, బ్రహ్మధర్మము యొక్క ప్రసాదము వలన మనమొక అమూల్యసత్యమును కనుగొన్నాము. మనము ఎడతెగక కృషిచేయుచుండినచో, మన ప్రయత్నములు ఎన్నడు విఫలములు కావు. ఈశ్వరుడు ఎప్పుడు మనకు విముఖుడు కాడు. ఈ సత్యమును మనము మన ప్రతిదినము అనుభవము వల్లే కనుగొనుచున్నాము. ఓ సాధు యువకులారా! మీ దుర్బలత్వమును జూచుకొని, మీరెందుకు బాధపడుచున్నారు? మీరెంత మాత్రమును నిరాశులు కావద్దు. మీకు ఆత్మశోధన చేసుకొని, హృదయమును పరిశుద్ధము చేసుకోవాలనే నిజమైన ధృఢసంకల్పమే మీకున్నచో, అంతకంటె కోరుకొనదగినది ఇంకేముంది? మీ అభీష్టము తప్పక నెరవేరుతుంది. మీకు ఏ సాధు సంకల్పము కలదో, ఈశ్వర సంకల్పము కూడ అదే. ప్రతి మానవుడు కూడా, ధర్మమునందు, పవిత్రతయందు, వర్ధిల్లాలన్నదే ఆయన కోరిక. ఆయన స్వయముగా మానవుల యొక్క హృదయముల యందు పవిత్రజీవనము యొక్క ఉన్నత ఆదర్శముల యొక్క దివ్యవాహినులను ప్రవహింప జేయుచున్నాడు. మనము మన హృదయమందిరమునందు ఆయన లేకుండజూచి, దానికి ఇనుప తలుపులు తగిలించి, పెద్దగడియలతో బిగించుకొని ఉండకపోతే, ఆయన ఎన్నడు మనకు దూరముగా నుండజాలడు. అప్పటికి, ఆయన తన వాత్సల్యముచే మనతో ఎడబాటును సహింపలేక, తలుపులెప్పుడు తెరుతురా, ప్రవేశమెప్పుడు దొరుకునా అని, ద్వారము వద్దనే వేచియుండును. ఆయన దయా సముద్రమునకు హద్దులేదు. సోదరీ సోదరులారా! ఆయన యందు మీ హృదయమును, మీ మనస్సును, సమస్తమును సమర్పించండి. మాయ మర్మము లెరుగని నిష్కల్మషమైన హృదయముతో, ఆయనను సమీపించండి. మీకాయన తప్పక స్వాగతమిచ్చును. లోకము నందు ఏ తండ్రైనా, బిడ్డ సమీపించినప్పుడు, ఎత్తుకొని ముద్దాడకుండా, విముఖుడై ఉండగలడా? మన తండ్రులకు తండ్రి, జగదేక పిత, మనము సంపూర్ణ హృదయముతో ఆయనను ప్రేమింపబోయినప్పుడు, ఆయన తన నిర్దాక్షిణ్య భావమును శీతలవారితో, మన హృదయమునందలి ప్రేమాగ్నిని, చల్లార్చివేయునా? మనము ఆయన ధర్మరక్షణార్థమై, ప్రాణములను సహితము అర్పించుటకు సంసిద్ధముగా ఉంటే, ఆయన మనకు తన అమోఘ సహాయమును అందింపక, నిరసన భావముతో చూస్తూ ఊరుకొనునా? మనము పాపతాపముల నుండి రక్షణ కోరినప్పుడు, ఆయన, మనకు చేయూతనిచ్చి, పాపపంకము నుండి రక్షింపడా? మనము ఆయన సన్నిధి చేరి, మన కృతఘ్నుతకు, మన అపవిత్ర జీవితమునకు, కన్నీరొడిక

గట్టునట్లు ఏడ్చుచుంటే, ఆయన తన ప్రేమ హస్తములతో మన కన్నీళ్ళను తుడిచి, దుఃఖోపశమనము చేయక ఊరుకొనగలడా? మనము ఆయన కొరకు బెంగ పెట్టుకొని, ఆయన ముఖసందర్శనమునకై తపించుచున్నప్పుడు, ఆయన తన ముఖచంద్రుని మనకు ప్రదర్శించి, మన హృదయతాపమును చల్లార్చడా? అట్లెన్నడు కాజాలదు. ఆ కరుణా సింధువు, ఆ దీనబాంధవుడు, ఆ శరణాగతవత్సలుడు, అట్లెన్నడును ఊరకొనజాలడు. అట్లు ఊరుకొనుట ఆయనకు స్వభావవిరుద్ధము. ఆయన వైపునకు మన మొక్క అడుగు ముందుకు పెట్టగలిగితిమా, ఆయన వేయి అడుగులు ముందుకు వచ్చి మనను కౌగిలించు కొనును. మనము ఆయనను బిందుమాత్రము ప్రేమించినయెడల, ఆయన తన ప్రేమ సింధువును మనపై ప్రవహింపజేయును. అహో! నిష్కల్మష హృదయముల యందు ఆయన తన ప్రేమసుధను ఎట్లు వర్షింప జేయుచున్నాడు! రండు! సోదరులారా! రండు ! మనమందరము సరళహృదయములతో ఆయనను సమీపించెదము. మన నీచ ప్రవృత్తులను మలిన భావములను విడిచి, ఆయన ఎదుట నిలబడి ఆయనతో ఇట్లు నివేదించెదము. "ప్రాణేశ్వరా ! నీవు మా జీవనమునకు జీవనమవు. జ్యోతులకెల్లను జ్యోతివి. మాకు నీ ప్రసన్న ముఖమును ప్రదర్శింపుము. మా హృదయములను నీవైపునకు ఆకర్షించుకొనుము. మేము నీకు దూరముగా పోజాలకుందుముగాక ! నిన్ను మా హృదయమునుండి ఎన్నడును దూరముగా ఉంచకుందుముగాక ! ఈ శుభ ముహూర్తమునుండి, మా సమస్త నీచపుటూహలను, మలిన భావములను పరిత్యజించుచున్నాము. మేము సంపూర్ణముగా, నీ అధీనులము అగుచున్నాము. నీ అనుగ్రహమును ప్రాణపదముగా సంరక్షించుకొందుము గాక! నీ మంగళ భావములనే మా హృదయముల యందు ధారణచేయుదుము. ఇక ఈ సంసారము యొక్క ఆకర్షణములో చిక్కుకొని మోహజాలములో పడకుండా ఉందుముగాక ! అనుదినము నీవైపునకు ఉన్నతి నొందించుము. నీ కండ్ల ఎదుటనే మా జీవితమును గడుపనిమ్ము. నీ హస్తమునందే మా జీవితమును సమర్పించుచున్నాము. మా సర్వస్వమును నీవే గైకొనుము" అని నివేదింతుము. దయానిధి అగు పరమేశ్వరుడు మన ప్రార్థనలను ఫలింపజేయును గాక ! ✦

**ఓమ్ ఏకమేవాద్వితీయమ్**

---

# యజుర్వేదము - 40వ అధ్యాయము - 10వ మంత్రము

**- బందా రవిశంకర్**

10. (అన్యదిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మాదేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధార స్వరః)

**అన్యదేవాహుః సమ్భవాదన్యదాహురసమ్భవాత్ ।**
**ఇతి శుశ్రుమ ధీరాణాం యే నస్తద్విచచక్షిరే ॥**
**(యజుః-40-10)**

**<u>పద విభజన :</u>**

అన్యత్ - ఏవ - ఆహుః - సమ్+భవాత్ - అన్యత్ - ఆహుః - అసమ్+భవాత్ - ఇతి - శుశ్రుమ - ధీరాణామ్ - యే - నః - తత్ - వి+చచక్షిరే

**<u>తాత్పర్యానుకూల పద విభజన :</u>**

సమ్+భవాత్ - అన్యత్ - ఏవ - ఆహుః - అసమ్+భవాత్ - అన్యత్ - ఆహుః - ఇతి - యే - ధీరాణామ్ - నః - తత్ - వి+చచక్షిరే - శుశ్రుమ

**<u>ప్రతి పదార్థము :</u>**

- విద్వాంసులు -

అసమ్భవాత్ = ఈశ్వరకృతమైన ప్రకృతి
అన్యత్ = (ఉపాసించుట కొరకు కాక) అన్య ఉపయోగము కొరకని
సమ్భవాత్ = మానవుని సృజనాత్మకత వలన జనియించినవి
అన్యత్ ఏవ = (ఉపాసించుట కొరకు కాక) అన్య ఉపయోగము కొరకని
ఆహుః = చెప్పుదురు
ఇతి = ఈ ప్రకారముగా
యే ధీరాణామ్ = ధీరులైన వారు, విద్వాంసులు
నః = మాకు
తత్ విచచక్షిరే = అట్టి వివరములను విపులముగా చెప్పగా
శుశ్రుమ = వినియున్నాము.

**<u>తాత్పర్యము:</u>**

ఈ శ్లోకమునందు అసంభూతి (అసమ్భవాత్) గాని, సంభూతి (సమ్భవాత్) గాని ఉపాసించుట కొరకు కాక, ఉపయోగించుట కొరకు ఉన్నవని ధీరులు, విపులముగా చెప్పగా తాము విని యున్నామని వైదిక ఆచార్యులు (దీర్ఘతములవారు) తెలుపుచున్నారు. నిరుక్తమును అనుసరించి "ధీః" అనగా బుద్ధి. ధీరుడు అనగా బుద్ధిమంతుడు అని అర్థము. ధీరులను వేదముల

యందు ఋషులుగా, ఆచార్యులుగా, జ్ఞానులుగా, పండితులుగా, విప్రులుగా, విద్వాంసులుగా తెలిపియున్నారు. వీరి యొక్క లక్షణములను గురించి శ్లోకము యొక్క చివర వివరముగా తెలుపబడినది.

<u>వివరణ :</u>

9వ శ్లోకములో అసంభూతి యనగా ఈశ్వరునిచే సృష్టించబడిన సూర్యుడు, చంద్రుడు, నదులు, సముద్రములు ఇత్యాదులని, సంభూతి యనగా మానవుడు సృజనాత్మకతతో తయారుచేయు కట్టడములు, ప్రతిమలు, వాహనములు, యంత్రములు, గృహోపకరణములు ఇత్యాదులని తెలుపబడినది. ఇట్టి అసంభూతిని, సంభూతిని ఎన్ని సంవత్సరములు ఉపాసించినను అజ్ఞానము, రౌరవాది ప్రాప్తి తప్ప ఏమియును పొందలేరని కూడా తెలుపబడినది. ఈ శ్లోకము అసంభూతి మరియు సంభూతి ఉపాసించుట కొరకు కాక, ఉపయోగించుకొనుట కొరకు ఉన్నవని తెలుపును. ఉదాహరణకు నదులను ఎన్ని వేల సంవత్సరములు ఉపాసించినను, దానివలన ఒనగూరునదేమియును లేదు. అటులకాక వాటికి ఆనకట్టలు కట్టుట ద్వారా, వేల ఎకరముల భూమిని సాగు చేయవచ్చును, జలవిద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చును మరియు వరద నీటిని అదుపు చేసి తద్వారా ఎంతో జననష్టమును, ఆస్తినష్టమును అరికట్టవచ్చును. అదే విధముగా వృక్షములు ప్రాణవాయువును (ఆక్సిజన్) విడుదల చేయును, కాలుష్యమును నివారించుటలో మరియు వర్షపాతమును పెంచుటలో తోడ్పడును. వేప, తులసి, మఱ్ఱి, రావి వంటి వృక్షములలో ఎన్నో చక్కని ఔషధ గుణములు కలవు. ఈ మొక్కల యందున్న ఔషధ గుణములను గుర్తించి వాటిని సరియైన విధముగా వినియోగించుకున్న యెడల అనేక రోగముల నుండి ఉపశమనమును పొందవచ్చు. అటులగాక వృక్షములను భగవంతుని ప్రతిరూపాలుగా భావించి ఉపాసించుట వలన ఒనగూరునదేమీ లేదు. అదేవిధముగా మట్టిని, నీటిని జోడించి చక్కని కట్టడములు నిర్మించవచ్చును, వివిధ రకముల వస్తువులను తయారు చేయవచ్చును. కానీ మట్టితో ప్రతిమలు జేసి జీవితాంతము ఆరాధించినను ఎట్టి ఫలితము ఒనగూరదు.

పై ఉదాహరణల ద్వారా మనిషి యుక్తితో పదార్థ ధర్మములను క్షుణ్ణముగా తెలుసుకొని, వాటిని తగురీతిలో ఉపయోగించుకొనవలెనే గాని, వాటిని ఉపాసించరాదని స్పష్టమగుచున్నది.

<u>**ధీరులు (విద్వాంసులు/పండితులు):**</u> నిరుక్తమును అనుసరించి ధీః అనగా బుద్ధి. ధీరుడు అనగా బుద్ధిమంతుడు అని అర్థము. ధీరులను వేదముల యందు ఋషులుగా, ఆచార్యులుగా, జ్ఞానులుగా, పండితులుగా, విప్రులుగా, విద్వాంసులుగా, సురులుగా పలువిధములగు పేర్లతో తెలిపియున్నారు. వేదములయందు వివరించబడిన ధీరుల యొక్క కొన్ని ముఖ్యమైన లక్షణములు క్రింద తెలుపబడినవి.

1. వీరు భగవంతుడు అద్వితీయుడని, నామరూప రహితుడని తెలుసుకొని, ఆయన యందే పూర్తి విశ్వాసమును కలిగి, మోక్ష మార్గమునందు ఎదురగు కష్టనిష్ఠూరములకు భయపడక, కేవలము పరమేశ్వరునినే సహాయము కొరకు వేడుకొనెదరు.

**త్వమగ్నే పుష్కరాదధ్యథర్వా నిరమన్థత । మూర్ధ్నో విశ్వస్యవాఘతః॥ (సామ పూర్వ -1-9)**

<u>**తాత్పర్యము :**</u>"సకల బ్రహ్మాండమును సృష్టించు పరమేశ్వరుడిని నిరంతరము నిశ్చలమైన, నిర్మలమైన మనస్సుతో, దివ్య జ్ఞానముతో తమ హృదయమునందు ధరించు వారే నిజమైన జ్ఞానులు, మేధావులు".

2. వీరు ఈశ్వర కృతములైన వేద గ్రంథములను క్షుణ్ణముగా అధ్యయనము చేయుచు, నిత్యము జ్ఞాన సముపార్జన గావించెదరు. తాము ఆర్జించిన జ్ఞానమును సదా ఇతరులకు బోధించెదరు మరియు లోకకళ్యాణము కొరకు ఉపయోగించెదరు.

**ఔర్వ భృగు వచ్ఛు చిమప్నవాన వదాహువే అగ్నిం సముద్రవాససం ॥ (సామ పూర్వ -1-18)**

<u>**తాత్పర్యము :**</u> "జ్ఞానపూర్వక యజ్ఞాది కర్మలను ఆచరించు ఆచార్యుని సామీప్యములో దివ్యమైన సంకల్పమును కలిగి అధ్యయనమొనర్చుట, అధ్యాపనమొనర్చుట, పురుషార్థపరులై వ్రత పాలనమొనర్చుట మొదలగు సత్కర్మల యందు స్థిరమైయున్న బుద్ధిమంతులు పరమేశ్వరుని ఎల్లవేళలా ప్రార్థించుచుందురు. వీరు ఇంద్రియ చంచలత్వమును అరికట్టి, సముద్రము కంటే విశాలమైన ఈశ్వరుని ఆశ్రయమును పొందెదరు".

3. వీరు పంచ మహా యజ్ఞములను ఆచరించుచు, ఇతరుల చేత ఆచరింపచేయుచు, కాలమును పరిపూర్ణముగా సద్వినియోగపరచుకొనెదరు.

**యత్పురుషేణ హవిషా దేవా యజ్ఞమతన్వత ।**
**వసంతోऽస్యాసీదాజ్యం గ్రీష్మఽ ఇధ్మః శరద్ధవిః ॥**
**(యజుః-31-14)**

<u>**తాత్పర్యము :**</u> "దివ్యగుణ యుక్తులగు విద్వాంసులు అన్ని ఋతువులయందు (వసంత, గ్రీష్మ, వర్ష, శరద్, హేమంత, శిశిర మొదలగు ఋతువులు) అనగా ఎల్లవేళలా, కాలమును వృథాపరచక, కాలమునే ఇంధనముగా వాడుచు, యజ్ఞములను విస్తృతముగా ఆచరించెదరు".

4. వీరు ఎల్లవేళలా ఈశ్వర నియమములకు బద్ధులై జీవనమును గడుపుచు, అట్టి నియమములను గూర్చి శిష్యులకు చక్కగా వివరించుచు, వారిని నియమబద్ధమైన జీవనమును గడుపు విధముగా ప్రేరేపించుదురు.

ఉపయామగృహీతఒ_సి వాయవఒ_ఇంద్రవాయుభ్యాంత్వైష తే యోనిః సజోషోభ్యాం త్వా ॥

**(యజుః 07-08)**

**తాత్పర్యము :** "పరమేశ్వరుని గూర్చి శిష్యులకు బోధించునటువంటి ఆచార్యుడు, చక్కని నియమబద్ధమైన జీవితమును గడుపును మరియు అట్టి నియమములను శిష్యులకు బోధించును".

5. వీరు సహనము, దయ, క్షమ, ధైర్యము ఇత్యాది గుణములను కలిగియుండి, అరిషడ్వర్గములను జయించెదరు. ఈ విషయములను ఆదిశంకర విరచితమైన వివేక చూడామణి యను గ్రంథము నందలి క్రింది శ్లోకము వివరించును.

**బ్రహ్మణ్యుపరతశ్శాంతో నిరింధన ఇవానలః । అహేతుక దయాసింధుర్బంధురానమతాం సతామ్ ॥**

**(వివేక చూడామణి-35)**

**తాత్పర్యము :** "వేదములను అనుష్ఠానపరముగా చదివినవాడు, పాపములను చేయనివాడు, కామము వలన కొట్టబడనివాడు, బ్రహ్మవిదులలో శ్రేష్ఠుడు మరియు సహనశీలుడు అయిన ఆచార్యుడు లేదా విద్వాంసుడు, సత్పురుషులకు బంధువై, మనుష్యుల మధ్య తారతమ్యమును చూపక, సముద్రము వంటి దయను కలిగి ఉండును".

---

# BRAHMOTSAV - SPREAD THE MESSAGE OF BRAHMA

**- Ashis Basu**

2,500 years ago (469-399 BC) the Greek Philosopher Socrates had said: The surest way to live with honor in this world, is to live in reality what we would appear to be.

On this day when Sadhu Navalrai, Sadhu Hiranand and their small band of colleagues Established the Sind Brahmo Mandir 130 years ago, we would do well to remember the Message of Socrates.

We celebrate 3rd Sunday of September as Brahmotsav. This day is special for all of us. Here we are Brahmos and friends, assembled in strength to celebrate this festive occasion. On such special days, most of us attend Mandir, Let us resolve to celebrate every Sunday as a Brahmotsav.

We need preparation for Bramhotsav. As the Mandir is cleaned and decorated today, we need to do the same with ourselves. We must clean ourselves, so that no dirt or stain remains in any corner of our hearts. But it is not enough to do the cleaning only on special occasions. We must do it every day.

Brahmotsava announces the arrival of the festive season as it were Ganesh and Durga Puja, Diwali and Ramzan, Christmas and Maghotsav. Brahmotsav acts as a reminder that all true religious believers are Brothers in Faith. No doubt, there are inor differences between believers of different faiths, but these differences cannot prevent our desire for meeting of hearts.

**1. BE GOOD BRAHMOS**

**As we celebrate Brahmotsav, let us remember what** *George Eliot, the writer has said: "Blessed is the influence of one loving human soul on another".* **That is the message of today.**

Param Brahma not only wants that we live our own lives in HIS image but also that we influence others to see HIM clearly. But some of us feel that "It is not our job to guide others. It is upto some special preachers, some Acharyas, some Padris, some Moulvis, some Mahants, or some Godmen to spread HIS Message." **But-** HE has given all of us the ability to influence others. As Brahmos, as human beings, we must do our duty - by being HIS spiritual messengers - **at home to our children, to our neighbours and friends, to our colleagues in office.** Each one of us can influence others – by setting our own examples, and by promoting HIS Message. We don't have to be full-time preachers to influence others. In fact, in Brahmo Samaj there is no concept of professional preachers. All it requires to spread HIS message is our hearts and our willingness, not our intelligence or our scholarship.

Brahma wishes only good for us. But some people in this world have gone astray and have become lost. Sadly, today, fanatics

are on the rampage, terrorists are attacking progressive and liberal forces all over the world, spoiling not only the name of their own religions, but spreading hatred and violence all around us – in Kashmir, Palestine, 9/11 at WTO, London Metro, recent Bombings at Bangladesh, Akshardham, Babri Masjid, the list seems to become endless. At such times, it is all the more necessary to spread the message of Brahmo Samaj – the message of love**.** Wouldn't it be much easier if life was simpler and people got along?

How can we be spiritual guides? It is not difficult ! First, do as Keshub Chandra Sen, Sadhu Navalrai and many other illustrious Brahmos of the past did - become CONTAINERS of God's message. There are many vacancies. The qualifications are very simple: (for example)

- our free Think for yourself. When Brahmo faith says that the human soul is capable of infinite progress, we are talking about our God-given ability to think logically, we are talking about will, not the will of some dubious Godman or some evil preachers of violence like Osama or Togadia.
- We tend to cling to our past – our past failures, our past mistakes. It is true that we must **learn** from our past mistakes. But if we do not let go, the past will start to control our lives. The key is to let go of the past mistakes, have a clear vision and trust HIM.
- Also we face trials and problems every day, but we must be motivated and stay motivated on daily basis.
- We have to influence people's lives with our own examples. We, for example, cannot teach kindness to our children if we are harsh to others. We must be ourselves kind. **As philosopher Karl Menninger said: What the teacher is, is more important than what he teaches.**
- We must always think about others and be moved by compassion not by selfishness. Try to **give** to people so that they can be victorious, not try to **take** from less fortunate ones. (think of Mother Theresa)
- Who do we and our children spend time with? Are they negative people, who are only concerned about themselves? We need to convert such negative friends to become positive persons or they will influence and destroy us.

Many of us cannot find the time to come to this Mandir every Sunday. Important as it is, it is equally, if not more important, to **live** like true Brahmos, influencing our children and our neighbours. When we sincerely take up our responsibility and calling, we find that God works in miraculous ways. There are many examples of ordinary men, whom we remember with reverence because they have been with God. Keshub Sen, Sadhu Navalrai and Sadhu Hiranand are only a few such examples. They were not born great! They were simple people but there was power in their simplicity. **Thomas Carlyle (1795-1881) Scottish Writer** - ***The work that an unknown good man has done, is like a vein of water flowing hidden underground, secretly making the ground green.***

One of the pioneers of the Brahmo Samaj, Acharya Shivnath Sashtri in his book **History of Brahmo Samaj**, gives an example:

Every Sunday, Navalrai went to the local jail and gave a sermon to the prisoners. I found many of the prisoners were moved to tears. As the result of Navalrai's efforts and sermons some of them changed their vicious ways of life. As a proof of this, Navalrai himself cited an incident.

*One day while he (Navalrai) was returning from work, it became dark in a forested area. A man came out of a little hut and offered hospitality. He said that he was once a prisoner in the town jail. Navalrai's sermons had brought such a change in him that on being released, he*

*started living an honest life with his wife and children. He always remembered Navalrai thankfully and invited him be his guest even for a single night. Ever afterwards Navalrai said that it was one of the happiest nights of his life.*

*It is no exaggeration when I say that Hyderabad became a sacred place to me just because such a saint as Navalrai lived there.*

From such examples, we know that Brahma works HIS miracles through ordinary men and women. Such people inspire others to follow the right path. When we follow in HIS path, when we believe in HIS power, nobody can stop us. When we become spiritual guide for others, Brahma's hand will be guiding us and showing us the right path.

**2. SPREAD BRAHMO MESSAGE**

It's not enough to say "we lead good lives, so we are good Brahmos". No doubt, a good Brahmo is one who is humble, kind, and generous to his fellow beings. But a **true** Brahmo is one who also **spreads** Brahma's message – by setting examples to others with their own lives, as well as by **promoting** HIS message, which we believe is also that of Brahmo Samaj. How many of us have told our family, our neighbours, our office colleagues about the greatness of Sadhu Navalrai and his message?

Today, more than ever, each one of us, each Brahmo, must stand up and be counted. We seem to be embarrassed that we are Brahmos. We do not declare boldly that we are Brahmos, because we do not have a true relationship with HIM. We have inherited a great heritage that:

- We believe that there is only one God, who is the creator, and the saviour. HE is infinite in power, wisdom, love, justice and holiness. HE is present everywhere, HE is eternal and blissful.
- We respect all great prophets and their thoughts, and gather truth from all great scriptures of the world. But we believe that HE alone is perfect, not any scripture, prophet, or God man
- We believe that our **soul** is immortal and capable of infinite progress, and is responsible only to HIM for our actions.
- Our happiness in this and the next world consists in worshipping HIM in spirit and in truth. And **true worship** is loving HIM, holding communion with HIM, and carrying out HIS will in all matters of life. The **true way of serving** HIM is to do good to man.

When we celebrate Brahmotsav today, we need to remember this great message and proudly spread it in our family, and among our neighbours.

As someone has said:

There is a torch – an energy - that shines in and through each of us, to provide guidance and support for ourselves and for our fellow beings. When we hold this torch to brighten another man's path, it also brightens our own.

**Awake, O Brahmo friends- Jago -** bring sanity, bring sense into this world gone mad. Take a pledge today to start living as true Brahmos – we will set our own examples, and also spread far and wide the wonderful message of Raja Rammohan, Maharshi Devendranath, Keshub Chandra and others. Each one of us counts. Each one of us can make a difference.

**Arise O Brahmo friends – Utho -** stand up and be counted. Do not be embarrassed to be Brahmos. Declare boldly your beliefs. We have inherited a great heritage. Let us be proud to be Brahmos. Let us be HISTORY MAKERS, NOT JUST HISTORY READERS.

Param Brahma, we pray to YOU, Bless us, preserve and keep us. May YOU mercifully look upon us and help us to spread YOUR message. Fill us with YOUR LOVE, so that we may live in loving relationships all our lives with each other and with YOU.

# మూర్తిపూజ

Ref – సత్యార్థ ప్రకాశము, ఏకాదశ సముల్లాసము
స్వామి దయానంద సరస్వతి.

శ్రీ స్వామీ దయానంద సరస్వతి రచించిన సత్యార్థ ప్రకాశము నుండి ప్రచురించబడుతున్న ఈ క్రింది వ్యాసంలో ఆయన పరమేశ్వరుని పొందుటకు "విగ్రహారాధన ఒక మెట్టుకాదు అగడ్త అని, వేదాది ఉత్తమ విద్యాభ్యాసము, ధర్మాచరణము మొదలగునవి మాత్రమే మెట్టుకాగలవని" సహేతుకంగా వివరించారు. వేదములలో మూర్తి పూజ నిషేధింపబడినదని తెలిపి, విగ్రహారాధనలో గల దోషములను విశదీకరించారు. పంచాయతన పూజ లేదా పంచదేవతా పూజ అనగా విగ్రహములను పెట్టి పూజించుట కాదని, బ్రతికి ఉన్న మాత, పిత, ఆచార్యులు మొదలగు వారిని గౌరవించుట మరియూ సేవించుట అని వేదమంత్ర సహితముగా తెలిపారు.

**గత సంచిక తరువాయి భాగం....**

**ప్రశ్న :– విగ్రహారాధన వలన పుణ్యము లేకపోయినా పాపము లేదు కదా?**

**ఉత్తరము:–** కర్మములు రెండే విధములు. (1) విహిత కర్మలు – వేదములో కర్తవ్యము అని ప్రతిపాదించబడిన సత్యభాషణ మొదలైనవి. (2) నిషిద్ధ కర్మలు. వేదములో అకర్తవ్యము అని నిషేధించబడిన మిథ్యా భాషణ మొదలైనవి. విహిత కర్మలను చేయడం ధర్మము, చేయకుండా ఉండడం అధర్మము. అలాగే నిషిద్ధ కర్మలను చేయడం అధర్మము, చేయకుండా ఉండడం ధర్మము. వేదములో నిషేధించబడిన మూర్తిపూజను మీరు చేస్తున్నారు. కావున పాపమెందుకు కాదు?

**ప్రశ్న:– వేదము అనాది కదా. ఆ కాలములో విగ్రహాలతో పనేంటి? అప్పుడు దేవతలు ప్రత్యక్షమయ్యేవారు. తరువాత తంత్రము వల్ల, పురాణముల వల్ల ఈ మూర్తిపూజ ఆచరణలోకి వచ్చింది. మనుష్యులలో జ్ఞానము, సామర్థ్యము తక్కువైనప్పుడు వారు పరమేశ్వరుని ధ్యానములోకి తెచ్చుకోలేక పోయారు. విగ్రహాలనైతే ధ్యానించగలరు అందువల్ల అజ్ఞానుల కోసమే ఈ విగ్రహారాధన. ఎలా అనగా ఒక్కొక్క మెట్టు ఎక్కితేనే కదా మిద్దెపైకి చేరగలిగేది. మొదటి మెట్టును వదలి పైకి వెళ్ళడం సాధ్యము కాదు. కావున మూర్తి మొదటి మెట్టు. విగ్రహములను పూజించగా పూజించగా జ్ఞానము కలుగుతుంది. అంతఃకరణము పవిత్రమౌతుంది. అప్పుడు పరమేశ్వరుని ధ్యానించే శక్తి కలుగుతుంది. గురిపెట్టి కొట్టేవాడు మొదట తాను పెద్ద గుర్తును చూసి బాణముతోనో, గుండుతోనో గురిపెట్టి కొడుతూ కొడుతూ తరువాత ఆ గుర్తు ఎంత సూక్ష్మమైనాగాని, గురిచూసి కొట్టగలుగుతాడు. అలాగే స్థూల విగ్రహమును పూజిస్తూ పూజిస్తూ తరువాత సూక్ష్మ బ్రహ్మమును కూడ పొందగలుగుతారు. ఆడపిల్లలు మొదట బొమ్మలతో ఆడుకుంటూ క్రమంగా నిజమైన పతిని పొందునట్లు మొదట విగ్రహములను పూజించి తరువాత పరమేశ్వరుని ధ్యానించగలుగుతారు. ఈ కారణమువల్ల విగ్రహములను పూజించడం దుష్టకర్మ కాదు.**

**ఉత్తరము:–** వేద విహితమైన ఆచరణము ధర్మము; వేద విరుద్ధమైన ఆచరణము అధర్మము అని నిశ్చయమైన తరువాత మీరు ఎంత చెప్పినా అధర్మము ధర్మమౌతుందా? కావున విగ్రహారాధన అధర్మమే అవుతుంది. వేదములకు విరుద్ధమైన గ్రంథములను ప్రమాణముగా అంగీకరించడం వల్ల మనిషి నాస్తికుడౌతాడు. చూడండి :–

**నాస్తికో వేదనిందకః ॥ మను.2.11 ॥**

వేదముల నింద అనగా వేదములను అవమాన పరచడం, త్యజించడం, విరుద్ధాచరణము చేయడం. అలా చేసేవాడు నాస్తికుడు అని మనుస్మృతిలో ఉంది.

**యా వేదబాహ్యాః స్మృతయో యాశ్చ కాశ్చ కుదృష్టయః ।**
**సర్వాస్తా నిష్ఫలాః ప్రేత్య తి మోనిష్ఠా హి తాః స్మృతాః ॥**
**॥ మను.అ.12.95 ॥**

వేదబాహ్యులు, దుష్టులైన వారు రచించిన గ్రంథములు జనులను దుఃఖసాగరములో ముంచివేస్తాయి. అవన్నీ కూడా నిష్ఫలములు, అసత్యములు, అంధకార రూపములు. కావున ఇహములోను, పరములోను దుఃఖమునే కలిగిస్తాయి.

**ఉత్పద్యంతే చ్యవంతే చ యాన్యతోఽన్యాని కానిచిత్ ।**
**తాన్యర్వాక్కాలికతయా నిష్ఫలాన్యనృతాని చ ॥**
**॥ మను.12.96 ॥**

వేదములకు విరుద్ధముగ రచించబడిన గ్రంథములు నవీనములు. అందువలన అవి త్వరగా నశిస్తాయి. కావున వానిని విశ్వసించడం నిష్ఫలము. అది సరి కాదు, తప్పు.

బ్రహ్మ మొదలుకొని జైమిని ఆచార్యుల కాలము వరకు కూడా ఈమతమునే అంగీకరిస్తూ వచ్చారు. వారు వేదవిరుద్ధమైన దానిని నమ్మక, వేదాలకు అనుకూలమైన దానిని ఆచరించడం ధర్మమని నమ్మారు. ఎలా అనగా వేదము సత్యధర్మ ప్రతిపాదకము. వేదమునకు విరుద్ధమైన తంత్రములు, పురాణగ్రంథములు అన్నీ కూడా అసత్యములు. ఇక అటువంటి వేద విరుద్ధమైన పుస్తకములలో విధించబడిన విగ్రహారాధన కూడ పాపకృత్యమే. మనుష్యుల జ్ఞానము జడపదార్థములను పూజించుటవల్ల వృద్ధిచెందదుకాని ఉన్నది కూడ మంటగలిసిపోతుంది. కావున జ్ఞానుల సేవా సాంగత్యము వల్ల జ్ఞానము అధికమౌతుంది, పాషాణాదులను పూజించుట

వల్ల కాదు. మనుష్యులు పాషాణాది మూర్తిపూజవల్ల పరమేశ్వరుని ఎన్నడైనా ధ్యానించగలుగుతారా? లేదు.

మూర్తి పూజ మెట్టు కాదు; ఒక పెద్ద అగడ్త. మనుష్యుడు దానిలో పడి తునాతునకలై పోతున్నాడు; మరల ఆ అగడ్త నుండి పైకి రాలేడు. అందులోనే పడి మరణిస్తాడు. వాస్తవముగా ధార్మికులైన చిన్న విద్వాంసుల మరియు పెద్ద విద్వాంసులైన యోగుల సాంగత్యములో సద్విద్యను అభ్యసించడం, సత్యభాషణాదులే పరమేశ్వరుని ప్రాప్తించడానికి "మిద్దెపైకి ఎక్కడానికి నిచ్చెనవలె" మెట్లౌతాయి. విగ్రహపూజ చేసి ఎవరు కూడా జ్ఞానులు కాలేదు. పైపెచ్చు మూర్తిపూజకులందరు వివేకశూన్యులై తమ మనుష్యజన్మను వ్యర్థముగ నష్టపరచుకొని మరణించారు. ఇప్పుడు మూర్తి పూజ చేస్తున్నవారు, ఇక ముందు చేయబోవు వారు కూడ మనుష్య జన్మ ఫలములగు ధర్మార్థ కామమోక్షములను పొందలేక విముఖులై నిరర్థకముగ నశించిపోతారు.

పరమేశ్వరుని పొందడానికి మూర్తిపూజ స్థూల లక్ష్యము లాంటిది కానేకాదు. ఆ లక్ష్యము ధర్మాత్ములైన విద్వాంసులు, సృష్టివిద్య మొదలగునవి అగును. కావునా ధర్మాచరణము, సృష్టివిద్యాదుల జ్ఞానమును వృద్ధిపరచుకుంటు, రాగా రాగా మనుష్యులు బ్రహ్మమును గూడ పొందగలరు. మూర్తిపూజ బొమ్మలాట లాంటిది కూడా కాదు. ముందుగా అక్షరాభ్యాసము, సుశిక్షను పొందడం అనేవి బొమ్మలాట వలే బ్రహ్మమును పొందుటకు సాధనములు. వినండి; మంచి శిక్షను, మంచి విద్యను పొందినప్పుడే సత్యస్వామియైన ఆ పరమాత్మను కూడ పొందగలుగుతారు.

**ప్రశ్న : సాకార వస్తువుపై మనస్సు నిలుస్తుందేగాని నిరాకార వస్తువుపై నిలవడం కష్టము. కావున మూర్తిపూజ ఉండి తీరవలసిందే.**

**ఉత్తరము:**-1) సాకారవస్తువుపై మనస్సు ఎప్పటికీ నిలువజాలదు. ఎలా అనగా దానిని మనస్సు తత్క్షణమే గ్రహించి దాని ప్రత్యేక అవయవమున తిరుగుచూ ఒకదాని నుండి మరొక దానికి పరిగెత్తుతుంది. ఇక నిరాకారుడైన పరమాత్మను గ్రహించుటకు మనస్సు తన సామర్థ్యము కొలది ఎంత పరిగెత్తినను దానికి అంతము దొరకదు. పరమేశ్వరుడు అవయవరహితుడు అందువల్ల మనస్సు చంచలమై తిరుగు అవకాశము కూడా లేదు. కాని ఆ పరమాత్మని గుణకర్మ స్వభావములను గురించి విచారణ చేస్తూ చేస్తూ ఆనందములో నిమగ్నమై నిలిచిపోవుచున్నది.

సాకార వస్తువునందే మనస్సు స్థిరముగా నిలువగలిగినచో ప్రపంచములో అందరి మనస్సులు స్థిరములౌతాయి. కారణమేమనగా మనుష్య స్త్రీ పుత్ర ధన మిత్రాది సాకారములందే మనస్సు చిక్కుబడి యుండును. కానీ ఎవరి మనస్సు స్థిరము కాదు కదా! కావున నిరాకారమునందు మనస్సును నిలుపనంతవరకు ఎవరి మనస్సునకు కూడా స్థైర్యము కలుగదు. నిరాకారము నిరవయవమగుట వలన దానియందే మనస్సు నిలువగలుగుతుంది. కావున మూర్తిపూజ చేయుట అధర్మము. ఇది మూర్తి పూజలో గల మొదటి దోషము.

2)కోట్లకొలది ధనమును దేవాలయములను కట్టడంలో వ్యయపరచుటవల్ల దరిద్రులవ్వడమే కాక ప్రమాదములు కూడా జరుగుచున్నవి.

3) దేవాలయములలో స్త్రీ పురుషులు చేరుటవలన వ్యభిచారము, కలహములు, రోగములు కలుగుచున్నవి.

4) విగ్రహారాధనయే ధర్మార్థ కామమోక్షములకు సాధనమని భావించి పురుషార్థరహితులై జనులు తమ మనుష్యజన్మను వ్యర్థము చేసుకొనుచున్నారు.

5) నానావిధములైన భిన్నభిన్న స్వరూపములు, నామములు, చరిత్రలుగల మూర్తులను పూజించువారు, ఐకమత్యమును మంటగలిపి విరుద్ధ మతములను ఆచరిస్తూ ఒకరితో ఒకరు భేదభావములను పెంచుకొని దేశమును నశింప జేయుచున్నారు.

6) విగ్రహములపై విశ్వాసము వలన శత్రువులకు పరాజయము, తమకు విజయము కలుగుతుందని నమ్మి సోమరులై కూర్చొనుచున్నారు. దానివలన తమకు పరాజయము గలిగి రాజ్యము పరాధీనమగుచున్నది. స్వాతంత్ర్యము నశించుచున్నది. సుఖసంపదలు శత్రువుల పాలగుచున్నవి. వారు పరాధీనులై చాకలి వాని గాడిదలవలె శత్రువుల చేతజిక్కి అనేక విధములైన దుఃఖములను అనుభవించుచున్నారు.

7) ఎవడైనా ఒకనితో నీవు కూర్చొను ఆసనము మీదనో లేదా నీ నామము మీదనో ఒక రాయిని పాతెదను అని అన్నచో వాడు క్రోధావేశుడై వానిని కొట్టుటకో, తిట్టుటకో పోతాడు కదా. అలాగే పరమేశ్వరోపాసనకు స్థానమైన హృదయముమీదనో, నామము మీదనో పాషాణాది మూర్తులను స్థాపించిన దుష్టులను ఆ పరమేశ్వరుడు నాశనము చేయకుండా ఉంటాడా?

8) భ్రాంతులై గుడి గోపురములను చూడడానికి దేశదేశాంతరములకు పోవుచు తిరిగి తిరిగి దుఃఖముల పాలగుచున్నారు. ఇలా ధర్మమును, ఐహిక అముష్మిక కార్యములను నష్టపరచుకొనుచున్నారు మరియు చోరులచేత చిక్కి పీడింపబడుచున్నారు. అట్లే మోసగాళ్ళ వలలో పడి నష్టపోవుచున్నారు.

9) దుష్టులగు పూజారులకు ధనమును ఇచ్చుచున్నారు. వారాధనమును వేశ్యాది పరస్త్రీగమనములోనూ, మద్యమాంసాహారములలోనూ, కలహ ద్రోహములలోనూ వినియోగపరచుచున్నారు. అందువలన ఇచ్చిన దాతకు సుఖమూలము నష్టమై దుఃఖము వాటిల్లుచున్నది.

10) పాషాణాది మూర్తులను సత్కరించుచూ, తల్లితండ్రులను, మాననీయులను తిరస్కరించుచు కృతఘ్నులగుచున్నారు.

11) విగ్రహములను ఎవరైన విరుగగొట్టినను, దొంగిలించినను రొమ్ములు బాదుకొని ఏడ్చుచున్నారు.

12) పూజారులు పరస్త్రీతోను, పూజారిణులు పురుషులతోను కూడుటవల్ల దూషితులై స్త్రీ పురుష పరస్పర ప్రేమకు నోచుకొనక తరచు దుఃఖితులగుచున్నారు.

13) స్వామియాజ్ఞను సేవకుడు సక్రమముగా పాలింపక పోవుట వల్ల పరస్పర విరోధభావము గల వారై నష్టభ్రష్టులగుచున్నారు.

14) నిర్జీవమగు జడమును ధ్యానించువారి బుద్ధి కూడా జడమైపోవుచున్నది. ఎలా అనగా ధ్యేయ వస్తువులోని జడత్వ ధర్మము, అంతఃకరణము ద్వారా ధ్యాత ఆత్మలో కూడా చేరుతుంది.

15) పరమేశ్వరుడు సుగంధయుక్తమగు పుష్పములు మొదలగు వానిని వాయుజలములలోని దుర్గంధమును నివారించుట కొరకు, ఆరోగ్యమును గలుగ జేయుట కొరకు రచించాడు. ఆ పుష్పములు చెట్టుపైనే ఉన్నచో కొన్ని దినముల వరకు అవి వాయుజలములను తమ సుగంధముతో శుద్ధిపరచుచు ఎంతో ఉపకరించును. అట్టి వాటిని పూజారులు విచ్చి విచ్చకముందే కోసి పాడు చేయుచున్నారు. ఇక ఆ పుష్పములు బురదలో కలసి మురిగి, సుగంధమునకు బదులు దుర్గంధము కలుగజేయుచున్నవి. ఏమి పరమేశ్వరుడు ఈ రాతిబొమ్మలను అలంకరించుటకా, పుష్పములను సుగంధయుక్తముగ రచియించినది?

16) మూర్తిపై ఉంచిన పుష్పములు, చందనము, నక్షతలు మొదలగునవి మట్టితో కలిసి అభిషేకపు నీటితో కొట్టుకొనిపోయి, మురుగు కాలువలలో మనుష్యమలముతో సమానమగు దుర్గంధమును వాయువులో వ్యాపింప జేయుచున్నవి. దానికి తోడు ఎన్నో జీవజంతువులు దానిలోపడి చచ్చి మురుగుచున్నవి.

మూర్తిపూజవలన ఇట్టి దోషములు అనేకములు కలుగుచున్నవి. కావున ఈ పాషాణాదులతో జేయబడిన విగ్రహములను పూజించుట సజ్జనులకు ఎంతమాత్రము తగదు. ఎవరు పాషాణాది మూర్తులను పూజించారో, ఇప్పుడు పూజించుచున్నారో, ఇక ముందు పూజించనున్నారో వారందరూ ఇంతకు పూర్వము చెప్పిన దోషముల నుండి తప్పించుకోలేరు. పూర్వము ఎవ్వరూ తప్పించుకోలేదు. ముందెవ్వరునూ తప్పించుకోజాలరు.

**ప్రశ్న : మరి ఏవిధమైన మూర్తి పూజ చేయుట, చేయించుట తగదా? కాని మన ఆర్యావర్తములో పూర్వము నుండి పరంపరగా పంచదేవపూజ వచ్చుచున్నది కదా ! శివుడు విష్ణువు అంబికా గణేశ సూర్యాదుల విగ్రహములను నిర్మించి వానిని పూజించుచున్నారు. ఇది పంచాయతన పూజ అవునా కాదా?**

**ఉత్తరము: –** ఏ విధమైన మూర్తిపూజను కూడా చేయరాదు. కాని దిగువ వ్రాయబడు మూర్తిమంతులైన వారికి పూజ అనగా సత్కారము చేయవలెను. పంచదేవ పూజ, పంచాయతన పూజ అను శబ్దములకు మిక్కిలి మంచి అర్థము కలదు. కాని విద్యావిహీనులైన మూఢులు ఆ ఉత్తమ అర్థమును వదలి ఇప్పుడు నికృష్టార్థమునే పట్టుకొని కూర్చున్నారు. నేడు ఆచరణలో ఉన్నవిధముగా శివాదులకు సంబంధించిన ఐదు విగ్రహములను చేసి పూజించుట పంచాయతన పూజ కాదు. ఈ పూజ నికృష్టార్థము వల్ల కలిగిన పూజ. వాస్తవమైన ఉత్తమార్థమునకు సంబంధించిన వేదోక్తమైన పంచాయతన పూజ, పంచదేవత పూజ లేక నిజమైన మూర్తిమంతుల పూజ ఏదో గమనించండి.

**మానో వధీః పితరం మోత మాతరం**
**॥ యజు.అ16.మం.15॥**

**ఆచార్య ఉపనమానో బ్రహ్మచారిణమిచ్ఛతే**
**॥ అథర్వ.క.11.వ.5.మం.17 ॥**

**అతిథిర్గృహానాగచ్ఛేత్**
**॥ అథర్వ.కాం.15వ.13.మం.6 ॥**

**అర్చత ప్రార్చత ప్రియమేధాసో అర్చత**
**॥ ఋ.మం.8.సూ.69.మం.8 ॥**

**త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి త్వామేవ ప్రత్యక్ష్యం బ్రహ్మ వదిష్యామి ॥ తైత్తిరీయోపని.వల్లీ.1.అను.1 ॥**

**కతమ ఏకో దేవ ఇతి స బ్రహ్మ త్యదిత్యాచక్షతే**
**॥శతపథ కాం.14.ప్రపాఠ.6.బ్రహ్మ.7.కండిక 10 ॥**

**మాతృదేవో భవ పితృదేవో భవ ఆచార్యదేవో భవ అతిథిదేవో భవ ॥ తైత్తిరీయోపని.వ.1.అను.11 ॥**

**పితృభిర్భ్రాతృభిశ్చైతాః పతిభిర్దేవరైస్తథా**
**పూజ్యాభూషయితవ్యాశ్చ బహుకల్యాణమీప్సుభిః**
**॥ మను.అ.3.55॥**

**ఉపచర్యః స్త్రియా సాధ్వ్యా సతతం దేవవత్పతిః**
**॥ మను.5.154 ॥**

**ప్రథమ దేవత :** మాత–తల్లి పూజనీయురాలు. అనగా పుత్రులు మనస్సు చేత, శరీరము చేత, ధనముచేత, తల్లిసేవ చేయుచు ఆమెను సంతోష పరుచవలెను. కాని హింసించి ఆమెకు ఎన్నటికీ దుఃఖము కలుగజేయకూడదు. **రెండవ దేవత :** తండ్రి– సత్కారార్హుడైన తండ్రికి కూడ తల్లి లాగానే సేవచేయవలెను.॥1॥ **మూడవదేవత :** వేదాది విద్యలను నేర్పించు ఆచార్యుడు– ఆచార్యుని మనోధనములతో సేవింపవలెను.॥2॥ **నాలుగవ దేవత :**అతిథి – విద్వాంసుడు, ధర్మాత్ముడు, నిష్కపటి, అందరి ఉన్నతిని కోరువాడు దేశసంచారము చేయుచు సత్యోపదేశము వల్ల అందరికి సుఖము చేకూర్చువాడగు అతిథికి సేవ చేయవలెను.॥3॥ **అయిదవ దేవత :** స్త్రీ తనపతిని, పురుషుడు తన పత్నిని ఆదరింపవలెను.॥4॥ ఈ ఐదుగురు మూర్తిమంతులైన దేవతలు. వీరి మూలముగానే మనుష్య దేహోత్పత్తి పాలనము, సుశిక్ష, విద్య, సత్యోపదేశము అనునవి కలుగుచున్నవి. ఇవియే పరమేశ్వరప్రాప్తికి సోపానములు, వీరికి సేవ జేయక రాళ్ళను పూజించు పామరులు నరకగాములు అనుట స్పష్టము. **– సశేషము**

# Devotion

- **Siluveru sudarshan**

We have to direct our **Karma and Jnana** in such a way as to make **Karma Yoga** and **Jnana Yoga** part of our lives. You may have gadgets, like helmets, goggles, etc., for reasons of safety; but are useless if we do not have the right attitude towards safety.

**Yoga** is mistakenly thought only to consist of a series of postures relating to physical movement and wellbeing. **Yoga** is an attitude of mind; a certain approach towards life and living. It is necessary that we cultivate such an attitude, with the help of which our **Karma** can become **Karma Yoga** and **Jnana** can become **Jnana Yoga.** That attitude is devotion.

Therefore one's attitude towards **Karma** matters a great deal. Elaborate preparation is needed to develop the right attitude to assimilate the teaching of Vedanta and reach the goal.

It is the predominant aspect of **Karma Yoga.**

When the intellect is suffused with devotion, we will eventually acquire the knowledge that liberates a person. That is **Jnana Yoga.**

It is possible to look at devotion from yet another perspective between **Karma** and **Jnana** is the mind – the seat of all emotions, attitudes, fixations and ideations. In fact, all action originates in the mind. Any radical transformation becomes possible only at the level of the mind, where all action begins.

The inner organ, the mind, has to be purified in order that one may develop the right attitude of action, as well as intellection. The ability to achieve this depends upon the emotional state of the person. The attitude of devotion enables such inner transformation and growth, which is essential in one's pursuit of the goal.

**Bhaja** is the verbal root from which the word **Bhakti** is derived. Thus, **Bhakti** is spontaneity, along with relish and love towards actions, like the daily prayer through which the individual relates to **Isvara.** When there is love towards the things of the world, one is called a worldly person. Having love for **God** makes one a spiritual person.

Love is the most fundamental guiding force of human heart. When our love is directed towards **Lord**, we call it **devotion**. Devotion is essentially a matter of directing the capacity to love that is present in the human heart. When this love is directed towards wealth or money, one turns into a miser, and when it is directed towards the pleasures of the flesh, the person is drawn into the vortex of worldliness rolled by sensate values.

The gradual shifting of the focus of love from the objects of the world to Lord is the path of devotion. True inner growth lies in developing love for lord and learning to relish that love. In fact, **mahatmas** that have gained self-knowledge experience only the emotions of love and compassion in their interaction with the world.

A devotee relishes everything connected to God; prayer is indeed a form of relishing on the other hand, if we were to eat it slowly and in little bits, it can be savored unhurriedly. He loves to employ some or all of the sense organs and the organs of action in the service of the God. Gradually, the devotee begins to love contemplating upon the God's name, form, glories and exploits.

We are worldly people and tend to relish all that this world offers. If we understand God and the world and learn to relate to both correctly, we relish that any relishing of world is detrimental to our well – being we are advised not to invest our emotion in the world. If our understanding grows of God, proportionately relishing of everything related to God grows we grow into **Bhakti** gradually.

Devotion is based in the two aspects of human life, **Karma and Jnana,** right perspective begins with the right attitude. There are people who imagine that God goes without food if we do not offer any in worship. It is not the service to God; it is simply service to one – self only. Worship is that in which one expresses true love and devotion to God and the manner in which we relate to the God.

---

శ్రీ వీరేశలింగం అనగానే వితంతు పునర్వివాహాలు ప్రధానంగా గుర్తొస్తాయి. కాని సమాజంలో పేరుకుపోయిన ప్రతి చెదునూ ఆయన చీల్చి చెండాడాడు. ఆచారాలు, శాస్త్రాల పేరిట సాగిన బూటకాలను పటాపంచలు చేశారు. పెద్దమనుషుల అల్పబుద్ధులను బదాబదలు చేశారు. ఆనాటికి అది గొప్ప సాహసమే. ఈనాటికి కూడా వాస్తు పేరిట, శకునాల పేరిట సాగే తతంగాలను చూస్తూనే ఉన్న మనం శ్రీ వీరేశలింగం అన్నేళ్ళ కిందటే వాటిని వినోదాత్మకంగా, విశ్లేషణాత్మకంగా చెప్పిన తీరుకు విస్తుపోకుండా ఉండలేం. ఆయన రచించిన హాస్య సంజివని అనే పుస్తకములోనుంచి వర్షము అనే రచనను యథాతథముగా ఈ సంచిక యందు ప్రచురించుచున్నాము.

# వర్షము

**– శ్రీ కందుకూరి వీరేశలింగం**

(గణపతిరావు కూర్చుండి చదువుకుంటుండగా శంకరశాస్త్రిగారు ప్రవేశించుచున్నారు)

గణ-- శాస్తుర్లు గారు! నమస్కారమండి.

శంక -- దీర్ఘాయుష్మస్తు! వంశాభివృద్ధిరస్తు! రాజద్వారే రాజభవనే సర్వదా దిగ్విజయమస్తు!

గణ -- అప్పుడే ఆశీర్వచనమంతా అయిపోయిందండీ? ఇక మీకు మరేమీ రావండీ?

శంక--ఈ ఇంగ్లీషు చదువుకొనే వాళ్లకు మమ్మల్ని చూస్తే వేళాకోళంగా ఉంటుంది.

గణ--వేళాకోళం కాదండీ. మీరు తాతగారవుతారు గనుక హాస్యానికన్నాను. కోపం వుంచకండి.

శంక--చిన్నవాడవు నీవొక మాటన్నా కానీ నాకు కోపం లేదు నాయనా ! నీవు చదువుకునే పుస్తకం పేరు ఏమంటారు?

గణ -- దీని పేరు "ఫిజికల్ జాగ్రఫీ" అంటారు.

శంక -- అందులో ఏమి వుంటాది?

గణ -- అందులోనా? భూమిని గురించీ, వాయువు గురించీ, సముద్రాన్ని గురించీ అనేక సంగతులు వుంటాయి.

శంక --నీవు ఇప్పుడు చదివేభాగం దేన్ని గురించి?

గణ -- వర్షాన్ని గురించీ మేఘాన్ని గురించి చదువుతున్నాను. అది మాకు ఇవాళ పాఠం.

శంక-- వర్షం ఎందుకు వస్తుందని చెప్పుతాడు? ఇంగ్లీషు పుస్తకాల ప్రకారం మేఘం అంటే ఏమిటి?

గణ-- సూర్యకిరణాల వేడిమి చేత సముద్రములోనూ, నదులలోనూ, మడుగులలోనూ వుండే నీరు ఆవిరి రూపంలో పైకి లేచి ఒక చోట కూడుకుని పైన గాలిలో మేఘంగా ఏర్పడి బరువు ఎక్కువయినప్పుడు నీరు కిందపడుతుంది. దాన్నే వర్షమంటారు.

శంక--అంతే గాని మేఘాలకు ప్రాణం వుండడమూ, ఇంద్రుడికి వాహనాలు కావడమూ అంతా అబద్ధమే అంటారా?

గణ-- నిస్సందేహంగా అబద్ధమే. మేఘాలకు ఏమిటి? ప్రాణం వుండడం ఏమిటి? వాటిలో పొగ, ఆవిరీ, గాలి తప్ప మరేమీ వుండదు.

శంక -- నీవు చెప్పింది ఎంత మాత్రమూ నమ్మతగి వుండలేదు. మేఘాలకు తప్పకుండా ప్రాణం వుంటుంది. పూర్వం యక్షుడి పెళ్ళాం దగ్గరకు రాయభారం కూడా పట్టుకు వెళ్లినవి. మేఘాలు సముద్రంలోకి వెళ్ళి నీళ్ళు తాగుతుండగా అనేకులు చూచినారు. అలా నీళ్లు తాగి వచ్చి అల్పాచమానం(మూత్రం) చేస్తే ఆ నీరు వర్షరూపంలో భూమి మీద పడుతుంది. అందుచేతనే వర్షపు నీరుకు భూమి మీద పడితేనే గాని శుద్ధిలేదు.

గణ--మేఘాలు సముద్రంలోకి వెళ్లి నీళ్లు తాగుతుండగా మీరెప్పుడైనా చూచారా? పామరులు చెప్పవలసిన మాట పండితులై వుండి మీరు కూడ విశ్వసిస్తారేమి? మేఘములేమిటి? నీళ్లు తాగడం ఏమిటి?

శంక--అయ్యయ్యో! నా మాట నమ్మకపోతే నేను ఏమి చెప్పను? మేఘములు వచ్చి సముద్రములోనే కాకుండా దాహం వేసినప్పుడు కోయవాళ్ల కుండల్లో కూడా కొండల మీదకి వచ్చి నీళ్లు తాగిపోతవి. కోయవాళ్లు పొంచివుండి నీళ్లు తాగడానికి కుండలలో దూరి నీళ్లు కతుకుతూ ఉన్నప్పుడు చట్టుక్కున మూతవేసి కుండ కింద మంటపెట్టి మేఘాలను వండుకుని తింటారు. ఈ సంగతి మా మేనమామ చూచినాడు.

గణ--ఆయనను అడిగితే ఆయన కూడ తన మేనమామ చూచినాడని చెప్పుతాడు. ఈలాంటి పిచ్చి కథలన్నీ అంధ పరంపరగా వ్యాపించి మూఢులు నమ్ముతారు. ఎవరూ ఏమీ చూచిన వారుండరు. కోయవాళ్ల మాటెందుకు? మీరు ఎవరు

ఇంట్లో లేనప్పుడు మీ బిందెలలో మంచినీళ్లు మా ఇంట్లో పోసుకుని ఆ నీళ్లు మేఘములు తాగిపోయినవని మా మేనమామ చూచినాడని మా దోడ్లో వాళ్లు మేఘాన్ని వండుకు తిన్నారనీ నేను చెపితే మీరు నమ్ముతారా?

శంక-- మీరు లక్ష చెప్పండి. వెయ్యి చెప్పండి. మేఘాలు జంతువులు కావడానికి సందేహం లేదు. ఎండకాక చేత నీళ్లు పైకి వెళ్లి కిందపడుతూ ఉండడమే వర్షమయితే రోజూ వర్షం కురుస్తూనే ఉండును. మేఘాలకు యజమానులు వున్నారు. వాళ్ల సెలవైతే కాని అవి వర్షం కురియవు.

గణ--మీరు చెప్పిన ప్రకారం అల్పాచమానం చెయ్యడానికి కూడా యజమానుల శలవు కావలెనా ఏమిటి? అలాగైతే మహా గొప్ప యజమానులు దొరికినారు.

శంక-- నేనూ అనేక శాస్త్రాలు చదివేడిసాను. నా మాట బొత్తిగా తీసివేయకండి. కావలిస్తే మీకు కావలసినన్ని శాస్త్ర ప్రమాణాలు కనపరుస్తాను. మేఘాలకు వరుణదేవుడూ, ఇంద్రుడూ ఇద్దరు యజమానులు. వారి సెలవైతేనే కాని వర్షం కురియదు. అందుచేతనే కొన్ని దేశాల్లో వర్షం కురియక క్షామం పడుతుంది. పూర్వం ద్వాదశ వర్ష క్షామాలు ఎందుకు వచ్చేవి?

గణ-- జనుల తెలివితక్కువ చేత వచ్చేవి. ఆనకట్టలు కట్టి కాలువలు తవ్వించి దేశమంతా నీరు ప్రవహించేటట్లు చేస్తే ద్వాదశ వర్షక్షామాలూ, గీమాలూ కూడా హడిలి పారిపోతవి. ఇప్పుడీ కాలువలు తవ్వించిన తరువాత ద్వాదశ వర్షక్షామాలు ఎప్పుడైనా రాగా మీరు చూచినారా?

శంక--అబ్బాయీ! చిన్నవాడవు నీకేమీ తెలియదు. పూర్వకాలపు వారిని, పెద్దలను అలా తిరస్కరించరాదు. వారు సర్వజ్ఞులు ఏమీ లేకపోతే వారు నిష్కారణంగా దేవతలు ఉన్నారని చెప్పరు. వర్షాలు లేనప్పుడు వారు వరుణ మంత్రాలు చదివి ఒక్క నిమిషంలో వర్షాలు కురిపించేవారు. దేవతలందరూ వారికి ప్రత్యక్షం. వర్షాలు లేనప్పుడు జనులందరూ వెళ్లి బ్రాహ్మల కాళ్లు పట్టుకుని వారిని సంతోషపరిస్తే తమ మంత్రశక్తి చేత వర్షం కురిపించి లోకానికంతటికీ సంతోషం కలుగచేసేవారు. బ్రాహ్మల వద్ద అలాంటి మహత్యము ఉన్నది గనుకనే అందరూ వారిని భూదేవతలని పూజచేస్తారు.

గణ-- అదంతా బ్రాహ్మలు తమ ఆధిక్యం నిలవడానికి పన్నిన ఎత్తుగడ. ఆ దేవతలు బ్రాహ్మలకు ఎంత ప్రత్యక్షమో శూద్రులకూ అంతే ప్రత్యక్షము. బ్రాహ్మలు కోరితే వర్షం కురిసేటట్టయితే శూద్రులు కోరినా వర్షం కురుస్తుంది.

శంక--అబ్బాయీ! బ్రాహ్మణ దూషం నీకు శ్రేయస్కరం కాదు. బ్రాహ్మలయందు తప్పకుండా గొప్ప మహత్యం వున్నది. ఇప్పుడు కూడా బ్రాహ్మలకు డబ్బు ఇచ్చి వారిచేత వరుణ మంత్రాలు చదివించి సహస్రఘటాభిషేకాలు చేయిస్తే ఎలా వర్షాలు కురుస్తవో చూచినావా? నిరుడు సంవత్సరం పెన్నేటి గ్రామంలో కాపులంతా పోగయ్యి నూరు రూపాయలు చందాలు వేసుకొని బ్రాహ్మలచేత సహస్రఘటాభిషేకం చేయిస్తే అది వరకు ఒక్క చుక్క పడనిది మూడు రోజుల కల్లా వర్షం కురిసింది.

గణ--ఇదంతా బ్రాహ్మలు జనులను తెలివి తక్కువ వాళ్లను చేసి వాళ్ల డబ్బు కడతేర్చడానికి పన్నిన మంత్రం కాని అంతకంటే వేరేమీ లేదు. ఆ వెయ్యికుండల నీళ్లు గుళ్లో పోయించడం కంటే తమ పొలాల్లో పోయించుకుంటే పొలాల్లో కొంత భాగమయిన తడిసిపోను. ఆ నూరు రూపాయిలూ ఖర్చుపెడితే శుభ్రంగా ఒక మోట బావి వచ్చును. ఆ నూరు రూపాయలూ కూలీవాళ్లకు ఇచ్చి నీళ్లు తోడించి పోయించిన బహుబాగా పొలాలు పండేవి. మూఢులు గనుక వాళ్లు నిష్కారణంగా నూరు రూపాయలు బ్రాహ్మల పొట్ట పెట్టి పాడు చేసినారు. నిరుటి సంవత్సరం మన ఊళ్లో సహస్రఘటాభిషేకం చేస్తే పైనుంచి ఒక్క చుక్క నీరు పడ్డది కాదు. వీధులు మాత్రం రొచ్చుపడి పది రోజులు నడవడానికి వల్ల అయింది కాదు.

శంక-- మంత్ర ప్రభావం కాకపోతే రెండో ఊళ్లో కురవడానికి కారణం ఏమిటి? నాకు తోచక అడుగుతాను చెప్పండి.

గణ-- మంత్ర ప్రభావం అయితే ఈ ఊళ్లో కురవక పోవడానికి కారణం ఏమిటో మీరు చెప్పండి చూతాము. ఈ సహస్రఘటాభిషేకాలు వేసవికాలంలో వర్షాలు కురిసే ముందు చేస్తారు. వాటంతట అవి వర్షాలు కురిస్తే బ్రాహ్మలు అవి తమ మహత్యం వల్లనే అంటారు కురియకపోతే కన్నంలో దొంగలు తేలుకుట్టినట్టు మాట్లాడక పూరుకుంటారు. తరువాత వర్షాలు కురిసినా కురియక పోయినా ముందుగా బ్రాహ్మలకు సంభావనలూ, సంతర్పణలూ తప్పవు. ఇది అంత పట్టపగలు అందరూ మేలుకుండగా చేసే మోసము.

శంక--అబ్బాయీ ! ఈ ప్రసంగం ఇక చాలించు. అంతకంతకు బ్రాహ్మణ దూషణ ఎక్కువ అవుతున్నది. బ్రాహ్మద్వేషం ముదిరిన తరువాత ఇక వాడితో మాట్లాడరాదు. ఇప్పుడు ఇంగ్లీషు చదువు వచ్చి ఈ మాల చదువు మూలంగా శాస్త్రాలూ, ఆచారాలూ మన్నుకొట్టుకుని అంత భ్రష్టయిపోతున్నాయి. ఇంగ్లీషు చదువుకున్న వాళ్లు అన్నింటికీ కుశ్శంకలు చేసి లోకమంత పాడు చేస్తున్నారు. రామరామ రామరామా! ఇక ఈ మాటలు వింటే పాపం వస్తుంది.

(అని చెవులు మూసుకుని లేచిపోవుచున్నాడు.)

# Eeswara Chandra Vidya Sagar – Part 1

- Madhu Bindu. D

Great people are born to rebuild the society. Such towering personalities not only enlighten them-selves but also influence people for generations ahead. History records their achievements as mile stones. Ishwara Chandra Vidya Sagar is one such a towering personality whose biography inspires us. Through-out his life he was determined to achieve the noble tasks undertaken while remaining humble in the process.

"Ishwara Chandra Bandopadhyay" was a polymath (a person of great learning in several fields of study) and he played a pivotal role in the Bengal Renaissance. He lived during 19th century and was considered to be a Sanskrit scholar, Social reformer, philosopher, academician, writer, translator, printer, publisher, entrepreneur and philanthropist. He worked relentlessly to transform the society. His contribution towards education and women upliftment in India was remarkable. He strived throughout his life to change the social status of women in India.

On 26th September 1820 Ishwara Chandra Vidya Sagar was born to Thakurdas Bandopadhyaya and Bhagavati Devi at Birsingha village in the Ghatal subdivision of Paschim Midnapore District. His father was a Sanskrit teacher and mother was a house wife. The well-disciplined brought up of father and generosity, charity of mother made him humble and honest. His parents were poor. At the age of six he was sent to Calcutta to stay with his relative Bhagabat Charan for higher education.

He was very studious and craved for knowledge in various fields along with curriculum. That quest made him to study under street lights as it was not possible for him to afford a gas lamp at home. He was rewarded with a number of scholarships for his academic performance and cleared all his examinations with excellence and in quick succession. Ishwara Chandra did a part-time job of teaching to support him-self and the family.

Ishwara Chandra studied in Sanskrit College, Calcutta for twelve years and passed out of the college in 1841 qualifying in Sanskrit Grammar, Literature, Alankara Shastra, Vedanta, Smruti and Astronomy. Meanwhile he had also cleared his Law examination in 1839. He received the title "Vidyasagar" from Sanskrit College due to his excellent performance in Sanskrit studies and philosophy. ('Vidya' means 'knowledge' and 'Sagar' means 'Ocean').

As per the customs of that time Ishwara Chandra married at the age of fourteen. His wife was Dinamani Devi. They had only one son named as Narayan Chandra Bandopadhyaya.

He joined Fort William College as principal lecturer in 1841 and worked in that college for five years. In 1846, he joined in Sanskrit college as assistant secretary. Ishwara Chandra proposed many changes to the existing education system of that college. This has resulted into a serious altercation with the management. Due to too many conflicts with the management he resigned from the college and temporarily took up the position of head clerk at Fort William College. Because of Ishwar's excellent knowledge and respect in the students the management of Sanskrit college had recalled him into the college. Then he re-joined Sanskrit College in 1849, as a professor of literature. In 1851, Ishwara Chandra became the principal of Sanskrit College. He implemented many reforms in the college. As a renowned college principal, he invigorated Sanskrit scholars to read and explain Vedas and other Shastras to the common people. The reforms introduced by Ishwara Chandra were not acceptable by that college management which compelled him to resign. Then, in 1854 a board of examiners was set up in the place of Fort William

College and Ishwara became very active member of that board.

In 1855 Ishwara Chandra was appointed as special inspector of schools with additional charges. He traveled around Bengal and visited schools. During his travels, he witnessed the pathetic conditions in which people lived. Superstitions and blind faith were prevalent due to lack of education. This motivated him to establish schools all over Bengal to spread the light of education. Within a span of two months he had motivated people to start-up 20 schools. In spite of unfavorable conditions for women education, he could able to pursue the problem by starting 30 schools exclusively for girls.

While moving around Bengal he observed the social discrimination and injustice towards women. In those days child widows were increasing in society. This disturbe Ishwara Chandra vidya sagar a lot. He observed, worked hard on child widows and understood all the major reasons. One of that was polygamy. The prevailing custom of Kulin Brahmin polygamy allowed elderly men – sometimes even on their death beds – to marry teenage or even prepubescent girls, to spare their parents the shame of not getting them married. After such marriages, these girls would usually be left behind in their parental homes as widows. There they might be subjected to orthodox rituals like semi-starvation, hard domestic labor, and close restriction on their freedom to move out of the house or to be seen by strangers. Many widows also had to shave their heads and don a white sari, supposedly to discourage attention from men. Many of these girls couldn't tolerate the ill treatment and would run away and turn out to prostitution for their livelihood. Ironically in 1853 it was estimated that Calcutta had a population of 12,718 prostitutes and public women who led a deplorable life.

Contd....

# దూరదృష్టి

**- శాంతి ప్రియ**

కొండాపురం అనే గ్రామంలో రాజయ్య అనే మోతుబరి ఉండేవాడు. అతని దగ్గర వీరయ్య అనే నమ్మకస్తుడైన వ్యక్తి పని చేస్తుండేవాడు. వీరయ్య అంటే అతనికి చాలా ఇష్టం, ఇద్దరూ మంచి స్నేహమును కలిగి ఉండేవారు.

పచ్చటి పంట పొలాలతో కళకళలాడుతూ ఉండే కొండాపురంలో వర్షాలు సరిగా పడకపోవడంతో నీటి ఎద్దడి ఏర్పడింది. నీటి ఎద్దడి అధికమవటం వలన అందరు ఊరి చివర ఉన్న ఒక పెద్ద మోట బావినుంచి నీటిని తెచ్చుకునేవారు. వీరయ్య కూడా తన యజమాని కోసం రెండు బిందెలతో కావడి కట్టుకొని రోజూ నీటిని మోసుకొచ్చేవాడు.

కొన్ని రోజుల తర్వాత ఆ రెండు బిందెలలో ఒక బిందెకి ఒక రంధ్రం పడింది. దారిపొడవున ఆ బిందెలోని నీరు కింద పడుతూ ఉండేవి, బిందెలో నీరు ఇంటికి వచ్చేసరికి సగం మాత్రం మిగిలేవి. దానిని చూసిన ప్రతి ఒక్కరు వీరయ్యని నీరు వృధా అవుతోందని, ఇక ఆ బిందెను వాడటం ఆపేయమని చెప్పేవారు. కానీ వీరయ్య వారి మాటలు వినకుండా ఆ బిందెలతోనే నీటిని తెచ్చేవాడు. అలా చిల్లు పడ్డ బిందెతో నీళ్ళు తెస్తున్న వీరయ్యను చూసిన వారందరు నవ్వుతూ హేళన చేయటం మొదలు పెట్టారు. కాని వీరయ్య వారెవరిని పట్టించుకునేవాడు కాదు. ఇలా కొంతకాలం గడిచింది.

కొన్ని రోజుల తర్వాత నీటిని తెస్తున్న వీరయ్యని రాజయ్య గమనించాడు. ఒక బిందెలో నీళ్ళు నిండుగా, మరొక బిందెలో సగానికే ఉన్నాయి. "ఎందుకీ బిందెలో సగం నీళ్ళే ఉన్నాయి?" అని ప్రశ్నించాడు. అందుకు వీరయ్య "బిందెకి రంధ్రం పడటం వల్ల అందులో నీరు ఇంటికి తెచ్చేసరికి సగం మాత్రమే మిగిలాయి" అని చెప్పాడు. దానికి రాజయ్య "ఎన్ని రోజులుగా ఇలా తెస్తున్నావు? ఈ రంధ్రం పడ్డ బిందెతో నీటిని తెస్తూ నీరు వృధా చేయటమే కాకుండా నీ కష్టాన్ని కూడా వృధా చేసుకుంటున్నావు" అని వీరయ్యను మందలించాడు. దానికి ఏమీ బదులు చెప్పకుండా మౌనంగా వెళ్ళిపోయాడు వీరయ్య. కానీ అతను ఆ బిందెతో నీళ్ళు తేవడం ఆపలేదు.

కొన్ని రోజుల తరువాత రాజయ్య మళ్ళీ ఒకరోజు వీరయ్యను నీళ్ళు తెస్తుండగా చూసి గట్టిగా నిలదీసాడు. "నేను నిన్ను ఈ బిందె మార్చమని చెప్పాను కద, ఎందుకు ఇంత మూర్ఖంగా చేస్తున్నావు? నా మాట మీద కూడా గౌరవం లేదా నీకు? ఊళ్ళో నీటి కరువు వచ్చి అందరు

అల్లాడుతుంటే నువ్విలా నీళ్ళు పారపోస్తావా?" అని కోప్పడ్డాడు.

"అయ్యా! నేను నీటిని వృధా చేయటం లేదు, ఒక మంచి పని చేస్తున్నాను. దయచేసి నాతో రండి" అని మోట బావివైపు తీసుకెళ్ళాడు. దారిలో ఇలా చెప్పసాగాడు.

"మూడు నెలల క్రితం పాతదైన ఈ బిందెకు చిల్లు పడటం వల్ల నీరు వృధా అవుతుండటంతో మీతో చెప్పాలని నేను మీ దగ్గరకు వచ్చాను. అప్పుడు మీరు పంటకు సంబంధించిన లెక్కలు చూసుకుంటున్నారు. గత కొన్నేళ్ళుగా పంటలు సరిగా పండకపోవడంతో నష్టం వస్తోందని గుమాస్తాతో చెప్పి బాధపడుతుండగా విని నేను చాలా మదనపడ్డాను." మన ఊరిలోని చిన్న, పెద్ద రైతులందరూ ఇదే సమస్యతో బాధపడుతున్నారు. గత కొన్నేళ్ళుగా సమయానికి కురవని వర్షాలే ఈ దుస్థితికి కారణం కద అని నా మనసు పరిపరి విధాలుగా ఆలోచించసాగింది.

ఏ పనిచేస్తున్నా నా మనసు మనసులో ఉండేది కాదు. ఇంత కష్టపడినా సరే ఎందుకు పంటలు పండడంలేదు? దేవుడు మనకు అన్యాయం చేసాడెందుకు? ఇలా ఎన్నో ఆలోచనలతో నా మనస్సులో కలకలం మొదలైంది. ఎంత ఆలోచించినా దేవుడు మనకు అన్యాయం చేస్తున్నాడనే అనిపించసాగింది. ఒకరోజు నేను నీళ్ళ బిందెను నీళ్ళ బిందెను ఎత్తుకొని ఇంటికి వస్తుండగా దారిలో ఒక ముసలి వ్యక్తి ఎండ తాపాన్ని తట్టుకోలేక నీడ వెతుక్కుంటు నడుస్తున్నాడు. అతను నన్ను చూసి "పదేళ్ళ క్రితం ఈ ఊరిలో ఎంతో చక్కగా దారిపొడువునా ఏదో ఒక చెట్టుండేది. చల్లటి నీడ దొరికేది. ఇప్పుడు చూడు ఒక్క చెట్టైనా లేదు. ఇలాగే చెట్లన్నీ కొట్టేసుకుంటూ పోతే ఈ ఊరిలో నీటి కరువేం ఖర్మ తిండికి కూడా గడవదు" అన్నాడు. అదేంటి తాత అలా అంటావు. వర్షాలు సరిగా పడకపోతే ఎవరేం చేస్తారు? అని అడిగాను. దానికి ఆయన బాబు నేను పెద్ద పెద్ద చదువులు చదువుకోలేదు కానీ నాకు ఒక విషయం మాత్రం ఖచ్చితముగా తెలుసు భగవంతుడు చాలా గొప్పవాడు, ఎవరికి అన్యాయం చెయ్యడు. ముందుచూపుతో ఆలోచించకుండా మనకు మనం మనం చేసుకున్న అన్యాయమిది. ఆ తాత చెప్పిన మాటలతో నాకు కనువిప్పు కలిగినట్లయింది. ఇది దేవుడు చేసిన అన్యాయం కాదు మనకు మనమే అన్యాయం చేసుకుంటున్నాం అనిపించింది. మనం స్వార్థంతో చెట్లు కొట్టేస్తున్నాం, ప్రకృతిని పాడు చేస్తున్నాం. అందువల్లే మనకు వర్షాలు సరిగా పడటం లేదు. నా చిల్లు పడిన బిందెనుండి కారుతున్న నీళ్ళవల్ల నేల తడిసి మట్టిలోంచి వచ్చే సువాసనవైపు నా ధ్యాస మళ్ళింది. ఆ వాసనతో నాకు తెలియని ఊరట కలిగింది. ఈ నీటిని ఉపయోగించి దారి పొడుగునా కొన్ని చెట్లు పెంచితే నా తర్వాత తరాల వారికైనా పనికొస్తుందనిపించింది. దారిపొడుగునా కొన్ని విత్తనాలు వేసాను. రోజూ నాబిందె నుండి కారుతున్న నీరు వాటి మీద పడి మెల్లగా విత్తనాలు మొలిచి మొక్కలయ్యాయి. ఇవి పెరిగి పెద్దయ్యాక చల్లదనాన్నివ్వడంతో పాటు వర్షాలు కురవడానికి తోడ్పడతాయని నా వంతు ప్రయత్నంగా ఇలా చేస్తున్నాను. ఇదిగో చూడండయ్యగారు అని దారి పొడుగునా తాను వేసిన మొక్కలను చూపిస్తూ చెప్పాడు.

బీడు వారిన భూమిలోనుంచి పచ్చగా మొలుచుకొస్తున్న ఆ మొక్కలను చూసి రాజయ్య ముఖం సంతోషంతో, ఆశ్చర్యంతో నిండిపోయింది. "ఒక విషయం చెప్పు, చెట్లుపెంచడం మంచి ఆలోచనే కానీ దానికి నువ్వు ఇంత కష్టపడి ఈ రంధ్రం పడ్డ బిందెను ఎందుకు ఎంచుకున్నావు రోజు చక్కగా నీళ్ళు పొయ్యొచ్చు కదా!" అని ప్రశ్నించాడు.

అందుకు వీరయ్య "ఇంత కరువు కాలంలో నేను మొక్కలు పెంచుతానంటే ఎవరు ఒప్పుకుంటారండి? తాగడానికే నీళ్ళు లేకపోతే ఇప్పుడు నువ్వు మొక్కలకు నీళ్ళు పోస్తావా అని నా పనికి అడ్డుపడతారు. దీనిలోని ఆంతర్యం ఎవరు గ్రహించకపోగా ఎపుడో పెద్దవయ్యే చెట్ల వలన ఇపుడు లాభం ఏముంది? దీనివలన ప్రస్తుతం ఉన్న సమస్య తీరదు కద అని వారిస్తారు. ఈ రోజులలో అందరు తక్కువ సమయంలో వచ్చే ఫలితానికై ఎదురు చూస్తున్నారు తప్ప ఇపుడు చేసే ఒక చిన్న పనివలన కొన్ని రోజుల తర్వాత వచ్చే పెద్ద ఫలితం గురించి ఎవరు ఆలోచించడం లేదు. అందుకే ఈ పద్ధతి ఎంచుకున్నాను. అందరూ హేళన చేస్తున్న సరే లెక్కచేయకుండా ఈ రంధ్రం పడ్డ బిందెతోనే నీటిని తెస్తూ ఉన్నాను. ఇలా రోజూ ఆ చెట్లకి నీళ్ళందడం వల్ల అవి పెరిగి పెద్దవవుతున్నాయి" అని చెప్పాడు.

వీరయ్య ఆలోచనా ధోరణిని అందుకు తగ్గట్టుగా అతను చేస్తున్న కృషిని చూసి రాజయ్య "వీరయ్య ! నీ ఆలోచన చాలా సరైంది. ఇందులో చాలా లోతైన వాస్తవాలు దాగి ఉన్నాయి. మన ఊరిలో ఎదురైన నీటి సమస్యను గురించి నేను కూడా చాలా మధనపడ్డాను. కానీ నేను దీనికి మూలం గ్రహించలేక పోయాను. నీవు చెప్పిన విషయం చాలా నిజం. దేవుడు ఎప్పుడు ఎవరికీ అన్యాయం చేయడు, మనకు ఆయన ఇచ్చిన ప్రకృతిని మనమే నాశనం చేసుకుంటున్నాం. మనకు మనమే అన్యాయం చేసుకుంటున్నాం. ప్రకృతిని మనం సరిగా చూసుకుంటేనే ప్రకృతి మనకు చక్కగా సహకరిస్తుంది. నీటి సమస్యే కాక నేడు మనుషులు ఎదుర్కొంటున్న చాలా సమస్యలకు తక్కువ సమయంలోనే ఫలితాలు పొందాలన్న వారి తొందరపాటు మరియు స్వార్థమే కారణం. కానీ నీలాంటి మంచివాళ్ళ వల్ల అందరికి ఎంతో మేలు జరుగుతుంది. నీవు విజ్ఞతతో ఈ ఊరి సమస్యకు గల కారణాన్ని గ్రహించి నిస్వార్థంగా ఈ ఊరి బాగు కోసం కృషి చేస్తున్నావు. ఇలా పదిమంది కోసం ఆలోచించే వారికి భగవంతుడు ఎపుడు తోడుగా

ఉంటూ అన్ని విధాల సహాయపడతాడు. నీవు చేసిన ఈ కష్టానికి దేవుడు తప్పకుండా మంచి ప్రతిఫలాన్ని అందిస్తాడు". నువ్వు చేసే ఈ మంచిపని గురించి మనం అందరికీ తెలియజేద్దాం. పచ్చగా ఎదుగుతున్న చెట్లను చూసి అయినా వారి ఆలోచనా ధోరణి మారుతుందని ఆశిద్దాం అని వీరయ్యతో చెప్పాడు.

**"ధర్మో రక్షతి రక్షితః వృక్షో రక్షతి రక్షితః"**
**మనం ధర్మాన్ని కాపాడితే ధర్మం మనలను కాపాడుతుంది, మనం ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనకు సహకరిస్తుంది.**

"ప్రకృతి భగవంతుని నియమములకు అనుగుణంగానే ఉంటుంది. మనిషి తన స్వార్థంతో ఈశ్వర నియమాలను ఉల్లంఘించినపుడల్లా ప్రకృతి నాశనం అవుతుంది. తత్ఫలితంగా మానవుడు కూడా నష్టపోతాడు. అదేవిధంగా భగవంతుడు మనకు అందించిన ధర్మాన్ని రక్షించినపుడే సమాజములో శాంతి నెలకొంటుంది, జీవితమునకు సాఫల్యము లభిస్తుంది. ఎందరో మహానుభావులు ధర్మబద్ధమైన జీవితాన్ని గడిపి మరెందరికో ఆదర్శంగా నిలిచి సమాజములో కొన్ని తరాల వరకు ధర్మస్థాపన జరిగేలా కృషి చేసారు. మనందరం కూడా ఇదే విధంగా కృషి చేస్తే ధర్మబద్ధమైన, శాంతియుతమైన సమాజాన్ని స్థాపించుకోగలుగుతాము."

## Samaj News

## U.N.BRAHMO SAMAJ, BALASORE

**146th ASADHOTSAV - 2015 –** The 146th anniversary Of establishment of Brahmo Samaj at Balasore was celebrated with a two days Programme on 13th & 14th July 2015. The utsav commenced with 'Udbodhan' on 13th evening Sri Amarendra Kar conducted the prayer and narrated briefly the history of Brahmo Movement at Balasore. He paid rich tributes to Vyaskabi Fakir Mohan Sanapati, Bhakta Bhagaban Chendra Das, Sadhu Nandalal Bandopadhay, and Yogi Padmolochan Das, The four founders of this Samaj, and subsequent followers who have served to propagate the movement. Hymns on this occasion was prepared by Sarbasari Biswa Ranjan Panda, Jitendra Kar, Sudhir Chandra Das and Smt. Dipti Panda.

'On 14th July morning special Divine Service was conducted by Sri Tapobrata Brahmachari of Kolkata accompanied by Sarbasrimati Debzani Brahmachari Dipti Panda and Sarbasri Biswa Ranjan Panda, Jitendra Kar, Sudhir Candra Das In hymns. Finally the congregation stood up and sang together 'Namo Deva Namo Deva Namo Niranjan Hari'. After The Prayer Services Annual General Body Meeting was held. Since Sri Shibesh Kumar Das has expressed his inability to continue as President due to his pretty old age, Sri Amarendra Kar was elected as President and rest of the office-bearers and Executive Body are allowed to continue as before.

In the evening 'Santibachan' was conducted by Sri Biswa Ranjan Panda as Acharya and Sarbasri Jitendra Kar & Sudhir Chandra Das joined in hymns. The Utsav was well attended, and all Present were served with 'Preethi Bhojan' on the Whole-Day Utsav. .

**187th BHADROTSAV-2015 –** The 187th Anniversary of establishment of 'Brahmo Sabha' by Mahatma Raja Rammohun Roy was celebrated in the Brahmo Mandir on Dt-23.08.2015 Sunday. Special Divine Service on this Occasion was held in the morning session, conducted by Sri Amarendra Kar. The Acharya Emphasized That Rammohun's 'Brahmo Sabha' was a place of common worship for all men women irrespective of cast, creed, colour and nationality for the one and only Supreme Father, the creator and preserver of this universe, which is unique in the history of world religion. He also stressed that we have got the responsibility to propagate this great ideology in order to make this world an Abode of peace and Tranquillity. On this occasion hymns were prepared by Sarbasri Biswa Ranjan Panda, Jitendra Kar & Sudhir Chandra Das.

The same evening, a special programme of Brahmo Sangeet was held by singers of Kolkata Brahmo Sama.The session commenced with a short introduction by Sri Prasun Ganguly followed by about fifteen Brahmo Sangeet by Sarbasmt. Reena Dolon Bandopadhay, Nabanita Sen and Sarbasir Sekhar Gupta, Subhashish Mazumdar and Subhrajit Adak. The programme was highly appreciated by one and all. Finally Sri Jitendra Kar Secretary of the Samaj thanked the singers and Sri Ganguly for making the programme a grand success.

## U.N.BRAHMO SAMAJ, BALASORE

**146th ASADHOTSAV -2015–**The 146th anniversary Of establishment of Brahmo Samaj at Balasore was celebrated with a two days Program on 13th & 14th July 2015. The utsav commenced with 'Udbodhan' on 13th evening. Sri Amarendra Kar conducted the prayer and narrated briefly the history of Brahmo Movement at Balasore. He paid rich tributes to Vyaskabi Fakir Mohan Sanapati, Bhakta Bhagaban Chendra Das, Sadhu Nandalal Bandopadhay, and Yogi Padmolochan Das, The four founders of this Samaj, and subsequent followers who have served to propagate the movement. Hymns on this occasion were prepared by Sarbasari Biswa Ranjan Panda, Jitendra Kar, Sudhir Chandra Das and Smt. Dipti Panda.

'On 14th July morning special Divine Service was conducted by Sri Tapobrata Brahmachari of Kolkata accompanied by Sarbasrimati Debzani Brahmachari Dipti Panda and Sarbasri Biswa Ranjan Panda, Jitendra Kar, Sudhir Candra Das in hymns. Finally the congregation stood up and sang together 'Namo Deva Namo Deva Namo Niranjan Hari'. After The Prayer Services Annual General Body Meeting was held. Since Sri Shibesh Kumar Das has expressed his inability to continue as President due to his pretty old age, Sri Amarendra Kar was elected as President and rest of the office-bearers and Executive Body are allowed to continue as before.

In the evening 'Santibachan' was conducted by Sri Biswa Ranjan Panda as Acharya and Sarbasri Jitendra Kar & Sudhir Chandra Das joined in hymns. The Utsav was well attended, and all Present were served with 'Preethi Bhojan' on the Whole-Day Utsav. .

**187th BHADROTSAV-2015 –** The 187th Anniversary of establishment of 'Brahmo Sabha' by Mahatma Raja Rammohun Roy was celebrated in the Brahmo Mandir on Dt-23.08.2015 Sunday. Special Divine Service on this Occasion was held in the morning session, conducted by Sri Amarendra Kar. The Acharya Emphasized That Rammohun's 'Brahmo Sabha' was a place of common worship for all men women irrespective of cast, creed, color and nationality for the one and only Supreme Father, the creator and preserver of this universe, which is unique in the history of world religion. He also stressed that we have got the responsibility to propagate this great ideology in order to make this world an Abode of peace and Tranquility. On this occasion hymns were prepared by Sarbasri Biswa Ranjan Panda, Jitendra Kar & Sudhir Chandra Das.

The same evening, a special program of Brahmo Sangeet was held by singers of Kolkata Brahmo Sama. The session commenced with a short introduction by Sri Prasun Ganguly followed by about fifteen Brahmo Sangeet by Sarbasmt. Reena Dolon Bandopadhay, Nabanita Sen and Sarbasir Sekhar Gupta, Subhashish Mazumdar and Subhrajit Adak. The program was highly appreciated by one and all. Finally Sri Jitendra Kar Secretary of the Samaj thanked the singers and Sri Ganguly for making the program a grand success.

**Report : Amarendra Kar**

## సమాజ వార్తలు

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** ఆధునిక భారత నిర్మాత, బ్రహ్మ సమాజ వ్యవస్థాపకులు శ్రీ రాజారామ్మోహనరాయ్ 182వ వర్ధంతి (సెప్టెంబర్ 27), బ్రహ్మర్షి రఘుపతి వేంకట రత్నం నాయుడు గారి 153వ జన్మదినం (అక్టోబర్1), జాతిపిత మహాత్మగాంధీ 146వ జన్మదినం (అక్టోబర్ 2) సందర్భంగా ఈ ముగ్గురు మహనీయులకు హైదరాబాద్ దక్కన్ బ్రహ్మసమాజ మందిరంలో ఘనంగా నివాళులు అర్పించడమైనది. వారి జీవితముల నుంచి స్ఫూర్తి తీసుకుని భారతజాతి ఔన్నత్యానికి అందరూ తోడ్పడాలని, అందుకు తగిన శక్తి సామర్థ్యములను ఇవ్వవలసినదిగా భగవంతుని ప్రార్థించడమైనది.

### "భావలహరి" గ్రంధావిష్కరణ

హైదరాబాద్ దక్కన్ బ్రహ్మసమాజ సీనియర్ సభ్యులు, మాన్యులు శ్రీ సిలువేరు సుదర్శన్‌గారు "ధర్మసాధని" తదితర పత్రికలలో ప్రచురితమైన తన వ్యాసముల నుంచి 30 వ్యాసములు ఏరి కూర్చి "భావలహరి" అను పేరుతో గ్రంథ ప్రచురణ గావించారు. ఈ గ్రంధావిష్కరణ, అంకితోత్సవ సభ హైదరాబాదులోని త్యాగరాయ గానసభా ప్రాంగణంలో సెప్టెంబర్ 18న కన్నుల పండుగగా జ్యోత్స్నా కళాపీఠం వారి ఆధ్వర్యంలో జరిగింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేయగా పూర్వ రిజిస్ట్రారు ఆచార్య

టి.గౌరీశంకర్‌గారు అధ్యక్షత వహించారు. డా॥కేశవరావు రాజ్యశ్రీ గారు గ్రంథపరిచయం చేశారు. ప్రముఖ సాహితీ వేత్తలు డా॥కె.వి.కృష్ణకుమారి (కృష్ణక్క), డా॥ముక్తేవి భారతి, డా॥ఎ.ఎస్.మూర్తి, దూరదర్శన్ పూర్వ సంచాలకులు శ్రీ ఓలేటి పార్వతీశం, జ్యోత్స్నా కళాపీఠం వ్యవస్థాపక కార్యదర్శి ఆచార్య ఎస్.శరత్ జ్యోత్స్నారాణి మున్నగువారు గ్రంథకర్త విశిష్ట గుణాలను, ఆ గ్రంథంలోని విశేషాలను విశదీకరించారు. ఈ గ్రంథము శ్రీ సుదర్శన్‌గారు పెద్ద అన్నగారైన సిలువేరు గంగారాం ఆర్యగారికి అంకితం చేయబడింది. శ్రీ సుదర్శన్‌గారికి శాలువలు, పుష్పగుచ్ఛములతో పలువురు సన్మానించారు. సభాప్రాంగణం మొత్తం అతిథులతో నిండిపోయి ఎంతో ముచ్చటగా కనిపించింది.

ఈ గ్రంథ సంపుటిలో 16 తెలుగు, 14 ఇంగ్లీష్ వ్యాసములు కూర్చబడినవి. నెహ్రూ, సమయం, ఆధ్యాత్మిక సాధన, సంపూర్ణ స్వాతంత్ర్యం, మాతృపాలన, కఠిన సత్యాలు, మానవ జీవితము, స్వస్వరూపం, భగవద్గీత, గీతాంజలి, స్వామీ వివేకానంద, సాధకుడు, వ్యక్తిత్వము, ఆధ్యాత్మికత–నైతిక విలువలు, సంపద, వెలుగు, wisdom, infinite potential, To begin a New, Ideal, Gruhasthe, Holy mother- a Tribute, swadharma, inner peace, happiness, security, tusni bhava in action, Death, Strength, Goal, Truth విషయములపై సంగ్రహంగా ఎంతో నేర్పుతో విషయ వివరణ యిచ్చారు. అన్ని వ్యాసములు చక్కగా చదువుకోవడానికి, మంచి విషయములను నేర్చుకోవడానికి ఎంతో దోహదపడతాయి. శ్రీ సుదర్శన్‌గారు ఇదివరలో “హృదయ మంజూష” పేరుతో తాము రచించిన వ్యాసములను ప్రచురించినారు. ఇది వారి రెండవ ప్రచురణ, వారిని హృదయపూర్వకముగా అభినందిస్తున్నాము. వారి కలం నుంచి ఇంకా ఎన్నో మంచి రచనలు రావాలను మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

ఈ గ్రంథము కావలసిన వారు రచయిత శ్రీ సిలువేరు సుదర్శన్,# 207, రిలయన్స్ రెసిడెన్సీ, అరవిందనగర్, Opp.N.T.R.Stadium హైదరాబాద్–500029 చిరునామా సంప్రదించగలరు.

**విషాద వార్త :** హైదరాబాద్ దక్కన్ బ్రహ్మసమాజ సీనియర్ సభ్యులు శ్రీ వడ్డాది శ్రీరామకృష్ణగారు సెప్టెంబర్ 18న నిర్యాణం చెందారని తెలియచేయడానికి చింతిస్తున్నాము. వీరు ఆరోగ్యం సహకరించినంత వరకు ప్రతి ఆదివారం క్రమం తప్పక బ్రహ్మసమాజ మందిరానికి విచ్చేసి సమాజ కార్యకలాపములలో ఎంతో ఉత్సాహంతో పాల్గొనేవారు. వీరు స్వర్గీయ డా॥లక్ష్మీపతి గారి సమీప బంధువులు. వీరి మృతి హైదరాబాద్ దక్కన్ బ్రహ్మసమాజమునకు తీరని లోటు. భగవంతుడు వీరి ఆత్మకు శాశ్వత శాంతి ప్రసాదించాలని ప్రార్థించుదాము. వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సానుభూతి. సెప్టెంబర్ 20 వ తేదీన సమాజములో వీరిని స్మరించుకొని నివాళులు అర్పించడమైనది.

### సందేశములు

ప్రణామంజలులు,

జూలై 2015 ధర్మసాధనిలో మహర్షి మహోపదేశములు 18వ ఉపదేశములో ముముక్షులైన వారికి అనేక రకాలుగా ఉద్బోధిస్తూ చివరగా ఆత్మబుద్ధి ప్రకాశకుడవైన ఓ పరమేశ్వరా ! మేము నీ శరణమునే వేడుకుంటున్నామని శరణాగతి భావాన్ని ప్రస్ఫుటింప చేసారు. అలాగే శుభ బుద్ధిని ప్రసాదించమని, మంగళభావాలను మేల్కొపాలని, భగవదిష్టానుసారంగా మనందరిని నడిపించాలని, మనందరిని ఆయన విశ్వసనీయ సేవకులుగా చేసుకోవాలని, ఆశీర్వదించి రక్షించమని చాల చక్కగా ప్రబోధించారు.

మహర్షుల వారికి, అలాగే ప్రచురించిన సంపాదక బృందానికి నా శతసహస్ర వందనములు.

– సిలువేరు సుదర్శన్, భాగ్యనగరము

### Message

Dharma Sadhani Editor,

Pranams.

Sanjoy Chanda addressing on maghotsav 2012, brahmo samajists in delhi, he emphasised the need of the prayer and its form, he says all great religions of the world recommend prayer to god. It is very true.

He ends his address as, when life fades, as the fading sunset, my spirit may come to you with out shame.

I thank you, as well as Sajoy Chanda for giving such speech and publishing the same in our bi monthly organ.

**Siluveru Sudarshan,**
**Bagya Nagar.**

### విరాళములు

| తేదీ | దాతపేరు | సొమ్ము | సందర్భము |
|---|---|---|---|
| 01.09.2015 | సిలువేరు సుదర్శన్ | 348 | 1. అల్లుడు గుండేటి చక్రధర్ 55వ జన్మదినం (19 నవంబర్)<br>2. రెండవ కుమారుడు ఓం ప్రకాశ్, జ్యోతిర్మయిల 16వ వివాహవార్షికోత్సవం (20 నవంబర్)<br>3. పెద్దన్నయ్య గంగారాం గారి 11వ వర్ధంతి (25 నవంబర్) |

వీరికి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

# బ్రహ్మధర్మం

1. సర్వతోముఖ పరిపూర్ణుడు, సర్వమునకు ఆది, తుది, ఏకమేవాద్వితీయుడు అయిన భగవంతుని యందు నాకు విశ్వాసముంది.

   ఆత్మకు మరణం లేదని, ఆత్మవికాసానికి ఉపాసన అవసరమని, మానవుని నైతిక ప్రవర్తనకు పూర్తి బాధ్యత అతనిదే నని నా నమ్మకం.

2. ఏకేశ్వరుని పితృభావాన్ని, మానవ సౌభ్రాత్రాన్ని, అఖిల విశ్వాన్ని నిబద్ధం చేసే ప్రేమ సూత్రాన్ని నే నంగీకరిస్తున్నాను.

3. సృష్టిలోని ఏ వస్తువును గాని, వ్యక్తిని గాని భగవంతునిగా పూజింపను.

   - మానవునికి దేవునికి నడుమ దూతలు, సిఫారసుదారులు అవసరమని అంగీకరింపను.
   - సర్వ సత్యమూ ఏదో ఒక వ్యక్తివల్ల, ఒక గ్రంథంవల్ల మాత్రమే తెలియగలదని భావింపను.
   - ఏ వ్యక్తినీ, ఏ గ్రంథాన్ని ఏ లోపమూ లేని పరమ ప్రమాణాలుగా గుర్తింపను.
   - నేను ఏ సంప్రదాయానికీ బద్ధుడనుగాను
   - సత్యం ఎక్కడి దైన, ఏనాటి దైనా నాకు శిరోధార్యం.
   - భగవంతుని స్వభావ, సంకల్ప విధానాలు తెలుసుకోగల శక్తి ప్రతివానియందు స్వతస్సిద్ధంగా వుంది.

4. ధర్మాధర్మ నిర్ణయంలో నా హేతుజ్ఞానాన్ని అంతఃప్రబోధాన్ని వినియోగించే హక్కు నాకు పూర్తిగా వుంది. ఈ స్వయం నిర్ణయాధికారంతో నాకు నచ్చినదే స్వీకరిస్తాను.

5. ఆధ్యాత్మికోపాసన నా నిత్య కర్మానుష్ఠానంగా అభ్యసిస్తాను. తదనుగుణంగా నా జీవిత స్వరూపాన్ని తీర్చిదిద్దుకోవడానికి శక్తివంచన లేక ప్రయత్నిస్తాను.

   దీనికి నాకు భగవంతుడు సహాయము చేయుగాక!

# THE FAITH OF BRAHMO SAMAJ

1. I believe in the existence of an all-perfect God, the origin and the ultimate of the Universe, in the immortality of the soul, in the necessity and efficacy of spiritual worship, and in the moral accountability of man.

2. I acknowledge the Fatherhood of God, Brotherhood of Man and the Kinship of all Creation in Love

3. I hold that no created object or person is to be honoured as God, no book or prophet is to be accepted as the sole and infallible source of Truth; and no mediator is to be recognised between man and God. I believe in natural and universal revelation. Truth is mine wherever it is.

4. In judging right and wrong I have the right to use my reason and conscience, and with this principle of self-determination I accept the good.

5. I cultivate the exercise of spiritual worship and prayerfully endeavour to live by these beliefs and ideals.

   May God help me in this.

- బ్రహ్మధర్మ సిద్ధాంతాలకు అనుగుణమైన భావాలతో రచనలు, వ్యాసాలు, రచయితల నుండి ఆహ్వానిస్తున్నాము.
- బ్రహ్మధర్మంపై వివరణకై గాని, సందేహాలుగా గాని పాఠకులు అడగవచ్చును. సమాధాన రూపంలో పత్రికలో ప్రచురించగలము.
- ప్రకటన రూపంలో గాని, విరాళాలుగా గాని, సభ్యత్వ రూపంలో గాని పత్రికకు సహాయం చేయవలసినదిగా కోరుతున్నాము. -సంపాదకులు

## అమ్మకమునకు సిద్ధముగా నున్నవి

| | | | |
|---|---|---|---|
| 1. | ఆత్మాన్వేషణ (డా ॥ గోగులపాటి లక్ష్మీపతి) | ... | 150-00 |
| 2. | నేను (డా ॥ గోగులపాటి లక్ష్మీపతి) | ... | 150-00 |
| 3. | బ్రహ్మానంద కేశవచంద్రసేన్ | ... | 2-00 |
| 4. | బ్రహ్మర్షి వేంకటరత్నద్యుతులు | ... | 10-00 |
| 5. | నీరాజనం - ప్రార్థనలు (ఆచార్య సీతారామబ్రహ్మం) | ... | 30-00 |
| 6. | బ్రహ్మధర్మ ప్రకాశిక - Part I | ... | 20-00 |
| 7. | బ్రహ్మధర్మ ప్రకాశిక - Part II & III | ... | 30-00 |
| 8. | Brahmo Theology - Part III | .... | 20-00 |
| 9. | Glimpses of the Eternal - By Acharya P. Sitaramabrahmam | .... | 70-00 |
| 10. | Brahmo, Prarthana Samajas in India | | |
| 11. | Sermons | .... | 40-00 |
| 12. | బ్రహ్మ గీతాంజలి (4వ ప్రచురణ) | ... | 40-00 |
| 13. | Rabindranath Tagore Gitanjali An Attempt at Interpretation by Sri Peddada Ramaswamy | .... | 15-00 |
| 14. | బ్రహ్మధర్మం (సిద్ధాంతం - సాధన) | ... | 15-00 |
| 15. | అనుదిన సంగ్రహ ప్రార్థనలు | ... | 5-00 |
| 16. | Heart Beats (Prayers by Acharya P. Sitaramabrahmam) | .... | 40-00 |
| 17. | బ్రహ్మధర్మ స్వరూప నిరూపణ | ... | 10-00 |

ఈ పుస్తకములు లభించు స్థానము

**అధ్యక్షులు, ఆంధ్ర బ్రహ్మసమాజము**

C-211, విష్ణురెసిడెన్సీ, వీధి నెం.11, గాంధీనగర్, హైదరాబాదు - 500 080.

**"ధర్మసాధని"** పత్రిక సంపుటములు 1 నుంచి 12 వరకు కొద్దిగా ఉన్నవి.

కావలసిన వారు తెప్పించుకొనవచ్చును.

విడి ప్రతి రూ.6/- సంపుటము(4 పత్రికలు రూ.20/- పోస్టు ఖర్చులు అదనము)

ఈ పత్రికలో ప్రచురింపబడిన రచనలలోని భావాలకు బాధ్యత రచయితలదే.

ధర్మసాధనికి గాని, ఆంధ్ర బ్రహ్మసమాజానికిగాని సంబంధం లేదు.

-సంపాదకులు